



Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 262 | బుధవారం 01 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# ఇస్ఫహాన్‌పై బాంబుల వర్షం

- బంకర్ బస్టర్లతో అమెరికా విధ్వంసం
- దుబాయ్‌లో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ దాడి
- హార్ముజ్‌లో టోల్ వసూలుకు ఇరాన్ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదముద్ర
- 'ధైర్యం చూపండి..చమురు తెచ్చుకోండి' : రెచ్చగొడుతున్న ట్రంప్
- అమెరికా అధ్యక్షుల మెహర్బానీ కోసం గల్ఫ్ దేశాల వెంపర్లాట

టెహ్రాన్- సూర్య వాస్తవం

ఇరాన్‌లో అణుకేంద్రాలు కలిగి ఉన్న కీలక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా బాంబుల వర్షం కురిపించింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై 2వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో భీకర స్థాయిలో విరుచుకుపడింది. దీంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. అమెరికా అధికారులను ఉటంకిస్తూ 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఈ విషయాన్ని పేర్కొంది. మరోపక్క ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 'ట్రూత్ సోషల్'లో పోస్టు చేశారు. దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అయితే, ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా-ఇజ్రాయిల్ దాడులకు పాల్పడ్డాయని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. దాడుల నేపథ్యంలో



ఈ ప్రాంతంలో వరుస పేలుళ్లు చోటుచేసుకోగా భారీగా మంటలు ఎగసిపడ్డాయి. దీనిపై ఇరాన్ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా.. ఇరాన్ సుమారు - మిగతా 2లో..



## బీహార్ ఆలయంలో తొక్కిసలాట

- తొమ్మిది మంది మృతి
- 12 మందికి తీవ్రగాయాలు

పాట్నా- సూర్య వాస్తవం

బీహార్‌లో మంగళవారం ఘోర విషాదం చోటు చేసుకుంది. నలంద జిల్లాలో ఒక ఆలయం వద్ద మంగళవారం ఉదయం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మృతి చెందారు. వీరిలో ఎనిమిది మంది మహిళలే. ఈ ఘటనలో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. జిల్లాలోని బీహార్ షరీఫ్ అనే పట్టణంలోని మేఘ్రా ప్రాంతంలో ఉన్న శీతల్ మాత ఆలయం వద్ద ఈ దారుణం జరిగింది. సాధారణంగానే ఈ ఆలయం వద్ద మంగళవారం నాడు భారీ రద్దీ నెలకొని ఉంటుంది. ఇక చైత్రమాసం లో చివరి మంగళవారం, మహావీర్ జయంతి కావడంతో ఆలయానికి ప్రజలు పోటెత్తారు. అయితే అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. క్యూలైన్లలో రద్దీగా ఉన్న సమయంలో వ్యాప్తిచెందిన ఒక రూమర్‌తో తొక్కిసలాట ప్రారంభమయింది. క్షణాల వ్యవధిలో ప్రజలు ఒకరిమీద ఒకరు పడిపోయారు. వారిని తొక్కుకుంటూ మరికొంత మంది వెళ్లిపోయారు. దీంతో ఈ దారుణం జరిగింది. ఈ సమయంలో ఆ ప్రాంతంలో - మిగతా 2లో..

# 14న క్వాంటం కంప్యూటర్

- రౌండ్‌టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు
- దేశంలోనే అత్యుత్తమ క్వాంటం : ఎన్‌క్యూఎం డైరెక్టరు జెవిబి రెడ్డి
- రానున్న మూడేళ్లలో వెయ్యి స్టార్టప్‌లు : కామకోటి

అమరావతి - సూర్య వాస్తవం




అమరావతి క్వాంటం సెంటర్లో ఏప్రిల్ 14న క్వాంటం కంప్యూటర్ (టెస్టింగ్) ఏర్పాటు చేస్తున్నారని, ఇది విద్యార్థులకు క్వాంటం టెస్టు కోసం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం క్వాంటం వ్యాలీ, హార్డ్‌వేర్ ఎకోసిస్టమ్స్‌పై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హార్డ్‌వేర్ ఉత్పత్తి, ఆల్గారిథమ్స్ రూపకల్పన వంటివి చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీ దేశానికి కొత్త దిశను చూపిస్తుందన్నారు. 2030 నాటికి ప్రపంచంలో ఐదు గ్లోబల్ హబ్‌లలో ఒకటిగా అమరావతి నిలుస్తుందని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల క్రితం ఐటీని, ఇప్పుడు క్వాంటంను అందిపుచ్చుకుంటు న్నామని తెలిపారు. అవేర్ ద్వారా రియల్‌టైమ్ డేటా సేకరించడంతోపాటు రియల్‌టైమ్‌లో నిర్ణయాలు జరిగేలా చేపట్టామని - మిగతా 2లో..



## నేడు లోక్‌సభలో 'అమరావతి' బిల్లు

- 2024 జూన్ 2 నుండి అమలులోకి

అమరావతి- సూర్య వాస్తవం

లోక్‌సభ ముందుకు నేడు (బుధవారం) అమరావతి బిల్లు రానుంది. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్దత కల్పిస్తూ రూపొందించిన ఈ బిల్లును కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రక్రియకు సంబంధించిన కసరత్తును కేంద్ర ప్రభుత్వ పూర్తి చేసింది. 2024 జూన్ రెండవ తేది నుండి అమరావతికి చట్ట బద్దత అమలులోకి వచ్చేలా ఈ బిల్లును - మిగతా 2లో..



## సామ్రాట్ సంప్రతి మ్యూజియాన్ని ప్రారంభించిన మోడీ

గుజరాత్ - సూర్య వాస్తవం

మహావీర్ జయంతి సందర్భంగా గాంధీనగర్‌లోని మహావీర్ జైన ఆరాధన కేంద్రం క్యాంపస్‌లోని కోబా తీర్థ్‌లో సామ్రాట్ సంప్రతి మ్యూజియాన్ని మంగళవారం ప్రధాని మోడీ ప్రారంభించారు. అశోకుని మనవడైన సామ్రాట్ సంప్రతి పేరు మీద స్థాపించిన ఈ మ్యూజియం జైనమతం గొప్ప చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి వావ్- థరద్‌లో పర్యటించి రూ. 20 వేల కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభం చేసి జాతికి అంకితం చేయనున్నారు.

# ట్యాంక్‌బండ్ శివకు సీఎం రేవంత్ రెడ్డి ఆపన్నహస్తం

- కుటుంబానికి రూ.5 లక్షలు అందజేత
- కుమారుడికి హోంగార్డు ఉద్యోగ నియామకపత్రం

హైదరాబాద్- సూర్య వాస్తవం



ట్యాంక్‌బండ్‌పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ట్యాంక్‌బండ్ శివకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆపన్నహస్తం అందించారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి శివ కుటుంబాన్ని తన ఇంటికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. అతని కుమారుడు వేణుమాధవ్‌కు హోంగార్డు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. ట్యాంక్‌బండ్ ప్రాంతంలో స్విమ్మింగ్ ఫూల్ నిర్మించి శివకు ఇవ్వాలనీ, అతని కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ట్యాంక్‌బండ్ శివ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నదనే విషయం సీఎం దృష్టికి వెళ్లింది. ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ ఈ స్థితిలో ఉన్న విషయంపై సీఎం చలించిపోయారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. తాజాగా శివ కుటుంబాన్ని ఇంటికి ఆహ్వానించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం ఆనందంగా ఉందని ట్యాంక్ బండ్ శివ, అతని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.



## నేతన్నల కుటుంబాల్లో వెలుగులు

- నేటి నుంచి ఉచిత విద్యుత్ అమలు
- మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు
- మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్
-ఏడాదికి రూ.150 కోట్ల వ్యయం
-మర మగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా
- రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్లు, మినీ కస్టర్ల ఏర్పాటు
- ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్
- నేతన్నల గౌరవప్రద జీవనమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

9లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# బీహార్ ఆలయంలో తొక్కిసలాట

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు, ఆలయ సిబ్బంది ఎవ్వరూ లేరని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిన తరువాతే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జ్ కూడా చేయాల్సి వచ్చింది. తరువాత స్థానికులు, పరిపాలన అధికారులతో కలిసి సహాయక కార్యక్రమాలు ప్రారంభించారు. క్షతగాత్రులను, మృతదేహాలను బీహార్ షరీఫ్‌లోని సాదర్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన తరువాత ఆలయాన్ని అధికారులు మూసివేశారు. ఆ ప్రాంతంలో భారీ సంఖ్యలో పోలీసుల్ని మోహరించారు.

**పోలీసుల్ని అక్కడకు తరలించడం వలనే..**

తొక్కిసలాట ఘటన నేపథ్యంలో బీహార్‌లో బీజేపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా మంగళవారం ఈ ఆలయం వద్ద రద్దీని ఉంటుందని తెలిసినా ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని విమర్శలు వస్తున్నాయి. మంగళవారం ఇదే జిల్లాలోని రాజ్‌గిర్ పట్టణంలో నలంద యూనివర్శిటీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ఉంది. ఈ పర్యటన కోసం భారీ సంఖ్యలో పోలీసుల్ని అక్కడకు ప్రభుత్వం తరలించిందని, ఆలయం వద్ద కనీస ఏర్పాట్లు చేయలేదని తెలుస్తోంది. ఈ విమర్శల నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై విచారణ కోసం జిల్లా అధికారుల నేతృత్వంలో బీహార్ ప్రభుత్వం ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. దీప్ నగర్ స్టేషన్ హౌస్ అధికారి రజ్మానీని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అలాగే, మృతుల కుటుంబాలు ఒక్కొరికీ రూ. 6 లక్షల పరిహారాన్ని బీహార్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'నలందలోని ఒక ఆలయం వద్ద తొక్కిసలాటలో భక్తులు మరణించడం అత్యంత హృదయవిదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. ఈ ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని సోషల్‌మీడి యాలో తెలిపారు. ఈ ప్రమాదంపై ప్రధాని మోడీ కూడా విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలు ఒక్కొకరికీ రూ 2 లక్షలు, గాయపడిన వారికి రూ 50 వేలు పరిహారం ప్రకటించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరీ కూడా ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేశారు. బాధిత కుటుంబాలను అన్నిరకాలుగా ఆదుకుంటామని చెప్పారు.

# నేడు లోక్‌సభలో 'అమరావతి' బిల్లు

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును సవరించి రాష్ట్ర రాజధానిగా అమరావతి పేరును చేర్చాలని, తద్వారా చట్ట బద్ధత కల్పించాలని మార్చి 28వ తేదిన రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. ఆ తీర్మానంలో ప్రతిపాదించిన వివిధ అంశాలను కూడా కేంద్ర ప్రభుత్వం తాజా బిల్లు లక్ష్యాలులో చేర్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 ప్రకారం హైదరాబాద్ పది సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగే విషయం తెలిసిందే. ఆ గడువు 2024 జూన్ ఒకటవ తేదితో ముగియడంతో రెండవ తేది నుండి అమరావతిని రాజధానిగా గుర్తించాలని తాజా బిల్లులో పేర్కొన్నారు. ఆ మేరకు పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5, సబ్‌సెక్షన్ 2లో అమరావతిని ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా పేర్కొంటూ, 2024 జూన్ రెండవ తేది నుండి అమలులోకి వచ్చేలా సవరిస్తూ ప్రతిపాదించారు.

**నేడు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు**

పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధతకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రాజధాని ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ ఉత్సవాలు నిర్వహించనున్నారు.

# మరోసారి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు

- తెల్లవారుజామున 5 గంటలకే ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీలు
- 2గంటలపాటు ఆసుపత్రి మొత్తం కలియతిరిగిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే రాకతో వైద్యులు, సిబ్బంది అప్రమత్తం
- రోగుల నుంచి కంప్లైంట్లు నిల్.. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఎమ్మెల్యే సంతృప్తి



**అనంతపురం - సూర్య వాస్తవం :** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించారు. తెల్లవారుజామున 5 గంటలకే ఆయన అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రెండు గంటల పాటు ఆసుపత్రి మొత్తం కలియతిరిగారు. ఎమ్మెల్యే దగ్గుపాటి రాకతో వైద్యులు, సిబ్బంది అప్రమత్తమ య్యారు. ముందుగా ఆయన ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. రోగులు వారి అటెండర్లతో మాట్లాడారు. వైద్యులు బాగా స్పందించారా..? మీరు వచ్చిన ఎంతసేపటికి అడ్మిట్ చేసుకున్నారు...? వంటి అంశాల గురించి కూలంకశంగా తెలుసుకున్నారు. అనంతరం ఆర్థో, గైనిక్, ఎంఎస్, ఎఫ్.ఎస్ వార్డులను పరిశీలించారు. రోగులు వారి అటెండర్లతో మాట్లాడారు. వైద్యులు స్పందిస్తున్నారా, మందులు సకాలంలో ఇస్తున్నారా, నర్సులు ఇతర సిబ్బంది పనితీరు ఎలా ఉంది వంటి అంశాల గురించి ఆరా తీశారు. రోగులు వారి అటెండర్ల నుంచి ఆసుపత్రిలో అందుతున్న సేవలపై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తమైంది. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతపురం ప్రభుత్వాసుపత్రి కేవలం 560 పడకలకు మాత్రమే ఉందని..కానీ ఇక్కడ 1200 మందికి పైగా ఇన్ పేషంట్లకు సేవలందిస్తున్నారన్నారు. అలాగే 2000 నుంచి 2500 మంది ఓపి ఉందన్నారు. ఇంత ఒత్తిడి ఉన్నప్పటికీ వైద్యులు ఎక్కడా రాజీ పడకుండా సేవలందిస్తున్నారన్నారు. రోగుల నుంచి ఎక్కడా ఫిర్యాదులు లేవన్నారు. ఏసీలు పనిచేయడం లేదు,కొన్ని మందులు లేవన్న విషయం తమ దృష్టికి వచ్చిందని.. వెంటనే మందులు కొనుగోలు ఇండెంట్ పెట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఏసీల మరమ్మతులు కూడా చేయడంతో పాటు కొత్త ఏసీలు కొనుగోలుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రస్తుతం కొన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయని.. వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ని కోరుతామని దగ్గుపాటి చెప్పారు. మరోవైపు సూపరింటెండెంట్ మల్లీశ్వరి మాట్లాడుతూ ఆసుపత్రిలో తమ పనితీరు ఎలా ఉందని తెలుసుకోవాలంటే ఆకస్మిక తనికెళ్ల ద్వారానే అది సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఇలా తనిఖీలు చేయడం ద్వారా వాస్తవాలు బయటికి వస్తాయన్నారు. ఇక్కడ అందుతున్న వైద్య సేవలపై రోగులు వారి అటెండర్లు పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారని ఆమె తెలిపారు..

# ఇస్ఫహాన్‌పై బాంబుల వర్షం

(మొదటిపేజీ తరువాయి)

540 కిలోల యురేనియం నిల్వలను ఇస్ఫహాన్‌లో ఓ భూగర్భ కేంద్రానికి తరలించినట్టు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు.. తమతో ఒప్పందం కుదుర్చుకోకపోతే..ఇరాన్‌లో భారీ విధ్వంసాన్ని సృష్టిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇక్కడ భారీఎత్తున దాడులు జరగుతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను కూల్చేశాం: ఐఆర్‌జీసీ**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా తయారుచేసిన ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయి. ఐఆర్‌జీసీ అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఇస్ఫహాన్ ప్రాంతంలో ఎగురుతున్న ఈ డ్రోన్‌ను ధ్వంసం చేసినట్టు ఐఆర్‌జీసీ వర్గాలు పేర్కొన్నాయి.

**హార్ముజ్‌లో టోల్ వసూల్ : ఇరాన్ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదముద్ర**

ప్రపంచంలోనే అత్యంత కీలకమైన సముద్రమార్గాల్లో ఒకటైన హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై టోల్ వసూలుకు ఇరాన్ పార్లమెంట్ గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి హార్ముజ్ నిర్వహణ ప్రణాళికకు పార్లమెంటరీ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం ఈ మార్గం గుండా ప్రయాణించే నౌకలు ఇకపై ఇరాన్ కరెన్సీ 'రియాల్' రూపంలో టోల్ చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రణాళికలో భాగంగా ఆర్థికపరమైన అంశాలే కాకుండా, జలసంధి భద్రత, పర్యావరణ పరిరక్షణ, నౌకల భద్రత బాధ్యతలను ఇరాన్ తన పరిధిలోకి తీసుకుంది. అమెరికా-ఇజ్రాయిల్ నౌకలు ఈ జలసంధి గుండా ప్రయాణించడాన్ని ఇరాన్ పార్లమెంట్ పూర్తిగా నిషేధించింది. అలాగే ఇరాన్‌పై ఏకపక్షంగా ఆంక్షలు విధించే దేశాల నౌకలకు కూడా అనుమతి నిరాకరించాలని నిర్ణయించింది. ఈ వ్యూహాత్మక జలసంధిపై తన సార్వభౌమత్వాన్ని చాటుకుంటూనే ఆదాయాన్ని పెంచుకోవాలని ఇరాన్ యోచిస్తోంది. ప్రపంచ ముడిచమురు సరఫరాలో ఐదో వంతు జరిగే ఈ మార్గం అంతర్జాతీయ జలాల పరిధిలోకి వస్తుందని అమెరికా సహా పలు దేశాలు చెబుతున్నాయి. అక్కడ టోల్ వసూలుకు ఇరాన్‌కు చట్టబద్ధత లేదని పేర్కొంటున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని బలపరిచే విధంగా ఈ ప్రణాళిక రూపొందించ బడినట్టు అధికారులు తెలిపారు. జలసంధి నిర్వహణలో ఒమన్‌తో కలిసి న్యాయపరమైన విధానాలు రూపొందించేలా ఈ ప్రణాళికలో ప్రస్తా వించారు. ప్రస్తుతం ఇరాన్, అమెరికా-ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం రెండో నెలలోకి ప్రవేశించిన నేపథ్యంలో ఈ నిర్ణయం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచ చమురు రవాణాలో పెద్ద భాగం ఈ జలసంధి గుండా సాగుతుండటంతో, దీనిపై నియంత్రణ అంతర్జాతీయంగా కీలక అంశంగా మారింది.

**దేశ సార్వభౌమాధికారానికి సంకేతం : ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రత కమిటీ సభ్యుడు**

హార్ముజ్ జలసంధిలో కొత్త విధానం అమల్లోకి వచ్చిందని, ఇది దేశ సార్వభౌమాధికారానికి సంకేతమని ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రత కమిటీ సభ్యుడు అలాఎద్దీన్ బొరూజెరీ పేర్కొన్నారు. యుద్ధ పరిస్థితుల్లో ఖర్చులు పెరుగుతున్నందున, ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి ఈ చర్య అవసరమని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ మార్పు తీసుకువచ్చామని అన్నారు. అయితే ఈ టోల్ వసూలుకు సంబంధించి ఆయన ఇదివరకే మీడియాతో మాట్లాడారు. ఒక్కో నౌకపై సుమారు 2 మిలియన్ డాలర్లు, అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.18 కోట్ల వరకు పన్ను విధించనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం హార్ముజ్ జలసంధి ప్రపంచ వాణిజ్యానికి కీలక మార్గంగా ఉంది. గల్ఫ్ ప్రాంతం నుంచి వెలువడే చమురు సరఫరాలో దాదాపు ఐదో వంతు ఈ జలసంధి మార్గం గుండానే సాగుతుంది.

**దేశంపై దాడి చేసే ఏ దురాక్రమణదారుడి కాళ్లనైనా నరికేస్తాం : ఇరాన్**

ఇరాన్ యుద్ధం ఆపాడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒకవైపు శాంతి చర్చలకు సిద్ధమని చెబుతూనే మరోవైపు ఆ దేశంపై దాడులకు పాల్పడుతున్నారు. అయితే అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఇరాన్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా దేశంపై దాడి చేయడానికి ప్రయత్నించే ఏ దురాక్రమణదారుడి కాళ్లను నరికేస్తాం'.

దాడికి తమపై దాడికి పాల్పడితే దేశ సాయుధ దళాలు అంతే గట్టిగా ప్రతిస్పందిస్తాయని ఇస్లామిక్ రివల్యూషరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) ఖాతం అల్- అన్బియా ప్రధాన కార్యాలయ ప్రతినిధి మంగళవారం హెచ్చరించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా ప్రెస్ టివి పేర్కొంది. అలాగే అమెరికా ఇరాన్‌పై భూతల దాడులకు పాల్పడితే.. ఇరాన్ కూడా వాటికి గట్టిగానే బదులిస్తుంది. ఇరాన్‌కు మద్దతుగా రష్యన్ చెచెన్ యూనిట్లను పంపడానికి సిద్ధమని మీడియా పేర్కొంది.

**ఇరాన్ యుద్ధం నుంచి ట్రంప్ నిష్క్రమణ! అమెరికా అధ్యక్షుడిని నమ్మలేమంటున్న విశ్లేషకులు**

పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన నాటి నుంచి ఇజ్రాయిల్‌తో కలిసి అమెరికా ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇరాన్ లొంగకపోగా దాడికి ప్రతిదాడి చేస్తోంది. దీంతో ఓ వైపు స్వదేశంలోనూ, మరోవైపు విదేశంలోనూ వ్యతిరేకత కారణంగా.. ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం నుంచి నిష్క్రమించాలని ట్రంప్ మదిలో ఉన్నట్టు లీకులు వస్తున్నాయి. గతంలో ఇరాన్‌తో చర్చలు జరుగుతున్న దశలోనే అమెరికా, ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీని హత్య చేసింది. పైగా తనకు ఇరాన్ చమురు అంటే ఇష్టమంటూ గొప్పగా ప్రకటనలు చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో ట్రంప్ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి చందంగా మారిందని స్పష్టమవుతోంది. దీంతో అమెరికా అధ్యక్షుడిని నమ్మలేమని విశ్లేషకులు అంటున్నారు.

**నాడు సద్దాం... నేడు ఖమేనీ... గల్ఫ్ దేశాలకు మింగుడుపడని నేతలు**

గల్ఫ్ దేశాల్లోని చమురు నిల్వలపైనే అమెరికా అధ్యక్షుల నిఘా ఉంటోంది. నాడు అమెరికా ఆధిపత్యంపై తెగించటానికి ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ సిద్ధమయ్యారు. గల్ఫ్ దేశాల్లోని ఆయిల్ నిక్షేపాలపై అమెరికా పెత్తనాన్ని నిలదీశారు. దీనిని గల్ఫ్ దేశాల్లోని పాలకులు వ్యతిరేకించారు. ఎలాగైన సద్దాం పీడ వదిలించుకోవటానికి.. అప్పటి అమెరికా అధ్యక్షుడు బుష్ వద్దకు వెళ్లి మోకరిల్లారు. సద్దాం హుస్సేన్‌ను పట్టుకొచ్చి మరీ ఉరిశిక్ష వేయించే దాకా వదిలిపెట్టలేదు. ఇప్పుడు ఖమేనీని ఎలాగైనా వదిలించుకోవాలని గల్ఫ్‌దేశాలు ట్రంప్‌ను ప్రాధేయపడుతున్నాయి. ఇరాన్‌పై యుద్ధం ప్రారంభించి.. రెండోనెలలోకి ప్రవేశించినా.. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం ఆగటం లేదు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాల పైనే కాదు.. ఆ దేశాల ఆర్థిక మూలాలపై కూడా యుద్ధం ప్రభావితమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మొజ్తబా ఖమేనీని ఓడించాలని అమెరికా అధ్యక్షుడిని కోరుతున్నట్టు కార్పోరేట్ మీడియా కథనాలు వస్తున్నాయి. అయితే ఇప్పటికే రెంటికి చెడ్డ రేవడిలా మారిన ట్రంప్ పరిస్థితి మరింత దారుణంగా తయారైందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

**అభ్యర్థనలే.. చర్చలేవు ట్రంప్ వాదనలను తిరస్కరించిన ఇరాన్**

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం రెండో నెలలోకి ప్రవేశించినప్పటికీ పురోగతి సాధించామన్న వాషింగ్టన్ వాదనలను ఇరాన్ తోసిపుచ్చింది. అమెరికాతో చర్చలు జరుపుతున్నామన్న విషయాన్ని ఖండించింది. పరస్పర విరుద్ధమైన ఈ కథనాలు తీవ్ర అపనమ్మకాన్ని వెల్లడిస్తున్నాయని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి చర్చలు జరపలేదన్న వాదనలను ఇరాన్ స్పష్టం చేసింది. అయితే చర్చలు "చాలా బాగా" పురోగమిస్తున్నాయని వాషింగ్టన్ పదేపదే చేస్తున్న ప్రకటనలకు ఇది విరుద్ధంగా ఉంది. 31 రోజుల సంఘర్షణ సమయంలో అమెరికాతో ఎలాంటి చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. పాకిస్తాన్‌తో సహా మధ్యవర్తుల ద్వారా ప్రతిపాదనలతో కూడిన చర్చల అభ్యర్థనను వాషింగ్టన్ కేవలం సమర్పించిందని అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ స్పష్టం చేశారు.

సైనిక చర్యలు కొనసాగుతున్నందున, ఇరాన్ తనను తాను రక్షించుకోవడం పైనే పూర్తిగా దృష్టి సారించిందని, తమ జాగ్రత్త వైఖరికి కారణమైన గత దౌత్యపరమైన "ద్రోహాలను" ఆయన గుర్తు చేసుకున్నారు. "మా వైఖరి చాలా స్పష్టం. అమెరికా సైనిక దురాక్రమణ, దండయాత్ర పూర్తి తీవ్రతతో కొనసాగుతున్నందున మా ప్రయత్నాలన్నీ ఇరాన్ అస్తిత్వాన్ని కాపాడుకోవ డానికే అంకితం చేయబడ్డాయి. గత అనుభవాలను మేము మా ప్రాణంతో సమానంగా చూశాం. ఏడాదిలోపు రెండు సందర్భాల్లో దౌత్యానికి జరిగిన ద్రోహాన్ని మేము మరచిపోం" అని ఇస్మాయిల్ బఖాయీ అన్నారు. మరోపక్క రహస్య సంప్రదింపులు నిశిత పరిశీలనలో ఉన్నప్పటికీ, ఈ పరస్పర విరుద్ధమైన వాదనలు టెహ్రాన్ , వాషింగ్టన్ మధ్య పెరుగుతున్న అంతరాన్ని స్పష్టం చేస్తున్నాయి. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ప్రారంభమైన ఇరాన్-అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం తీవ్రతరం అవుతూనే ఉంది.

**చమురు ట్యాంకర్‌పై దాడి**

దుబారు పోర్టులో భారీ అల్-సల్మీ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ దాడి చేసింది. ఇది చమురు లీకేజీకి దారితీయవచ్చని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ హెచ్చరించింది. లెబనాన్‌లో ముగ్గురు ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షకులు హత్యకు గురైన ఘటనకు ప్రతిస్పందనగా, ఫ్రాన్స్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశాన్ని కోరింది. అలాగే జిద్దా నగరంలో జరిగిన శిఖరాగ్ర సమావేశం అనంతరం, సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్, ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీ, జోర్డాన్ రాజు అబ్దుల్లా 2 ప్రాంతీయ పౌర మౌలిక సదుపాయాలపై ఇరాన్ దాడులను తీవ్రంగా ఖండించారు.

**"ధైర్యం చూపండి.. చమురు తెచ్చుకోండి..." ఇతర దేశాలను రెచ్చగొడుతున్న ట్రంప్**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్త చమురు సంక్షోభాన్ని సృష్టిస్తోంది. ఇరాన్ హార్ముజ్ జలసంధిని దిగ్బంధించడంతో చమురు ట్యాంకర్లు, నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో చమురు ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హార్ముజ్ జలసంధి నుంచి జెట్ ఇంధనం అందని బ్రిటన్ వంటి దేశాలు ఇరాన్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలో చేరడానికి నిరాకరించాయని ఆయన సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. "మీకు నాదొక సూచన. మొదటిది: అమెరికా నుంచి చమురు కొనండి. మా వద్ద పుష్కలంగా చమురు ఉంది. రెండవది: ధైర్యం చూపండి..

హార్ముజ్‌కు వెళ్లి చమురు తెచ్చుకోండి." అని సూచించారు. అంతేకాక "మీరు సొంతంగా పోరాడటం నేర్చుకోవాలి. మీరు మాకు ఎలాగైతే అండగా ఉండరో, అలాగే అమెరికా మీకు ఎల్లప్పుడూ అండగా ఉండదు. ఇరాన్ బలహీనపడింది. కష్టమైన పని పూర్తయింది. ఇప్పుడు వెళ్లి చమురు తెచ్చుకోండి." అని ట్రంప్ పోస్టు చేశారు.

# 14న క్వాంటం కంప్యూటర్

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఎఐ డాక్టర్, ఎఐ ట్యూటర్, ఎఐ అగ్రనామిస్ట్ వంటి సేవలు పౌరులకు అందాల్సి ఉందని తెలిపారు. అమరావతిలో నిర్మిస్తున్న రాజధాని ఎనిమిది టవర్లలో ఆవిష్కరణలు, పరిశోధనలు, స్టార్టప్‌లకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. హార్డ్‌వేర్‌ను దిగుమతి చేసుకోకుండా ఇక్కడే తయారు చేసుకునేలా ప్రణాళిక ఉంటుందని వివరించారు. దీనికి అవసరమైన టెక్నాలజీ అందించాలని నేషనల్ క్వాంటం మిషన్‌ను కోరారు. రానున్న రోజుల్లో అత్యుత్తమ క్వాంటం హబ్‌గా రాష్ట్రం నిలుస్తుందని నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టరు డాక్టర్ జెవిబి రెడ్డి తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఏర్పాటైన నేషనల్ క్వాంటం మిషన్ విజన్‌కు అనుగుణంగా రాష్ట్రంలో ఏర్పాటుకు సిఎం చొరవ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. ఐబిఎం, టిసిఎస్ వంటి సంస్థల భాగస్వామ్యంతో క్వాంటం టెక్నాలజీకి పెద్దయెత్తున చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఇప్పటికే వేలాది మందికి శిక్షణ ఇస్తున్నామని, దీనికి జాతీయ క్వాంటం మిషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అనేక కంపెనీలు, స్టార్టప్‌లు దీనిలో భాగస్వామ్యం అవుతున్నాయని పేర్కొన్నారు. ఎపి క్వాంటం మిషన్ అపెక్స్ కమిటీ ఛైర్మన్ మద్రాసు ఐఐటి డైరెక్టరు డాక్టర్ కామకోటి ఆన్‌లైన్లో మాటా ?లడారు. అమరావతి క్వాంటం సెంటర్ పరిధిలోకి రానున్న మూడేళ్లలో వెయ్యికిపైగా స్టార్టప్‌లు వస్తున్నాయని తెలిపారు. దీనికి అనుగుణంగా సదుపాయాలు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. అమరావతి క్వాంటం సెంటర్ (ఎక్యూసి) డైరెక్టరు సివి శ్రీధర్ మాట్లాడుతూ.. 2030 నాటికి ప్రపంచంలో టాప్ 5 క్వాంటం హబ్‌లలో అమరావతి ఒకటిగా నిలవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికోసం ఎనిమిది టవర్లతో కూడిన భవనాలు నిర్మిస్తున్నామని, ఏప్రిల్ 14న మేథాటవర్స్, ఎస్ఆర్ఎంలోని సెంటర్లలో క్వాంటం కంప్యూటర్ టెస్టు జరుగుతుందని పేర్కొన్నారు. అక్టోబరు నాటికి ఇన్నోవేషన్ సెంటర్ కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. ఎక్యూసి ఎక్స్‌పర్ట్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కె సత్యనారాయణరాజు మాట్లాడుతూ.. అమరావతిలో నిర్మించే ఎనిమిది టవర్లలో రెండిటిని క్వాంటం టెక్నాలజీ హార్డ్‌వేర్ ఆపరేషనల్ సిస్టమ్ కోసం నిర్మిస్తున్నారని తెలిపారు. క్యూబీట్స్ ప్రతినిధి మల్లికార్జున్ మాట్లాడుతూ.. తమ సంస్థ డీప్ టెక్నాలజీ, పొజిషనింగ్, లేజర్ అప్లికేషన్, సెమీ కండక్టర్ వంటి అంశాల్లో పనిచేస్తుందని తెలిపారు. క్వాంటం ఎఐ గ్లోబల్ ప్రతినిధి చిట్టూరి సంజరు మాట్లాడుతూ.. ప్రతి విదార్థినీ క్వాంటం నిపుణుడిగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో సీడాక్ ప్రతినిధి మాగేష్ యథిరాజన్, డిడాట్ ప్రతినిధి డాక్టర్ రాజకుమార్ ఉపాధ్యాయ, క్యూబిట్ ఫోర్స్ ప్రతినిధి డాక్టర్ వెంకట సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్ఎం ప్రొఫెసర్ సతీష్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కంగారు పెట్టించిన కగార్



ఆపరేషన్ కగార్... మావోయిస్టులను కంగారు పెట్టేసింది. ఉడుకు రక్తంతో చావంటే తెలియని భయం... వయసు మీరిన తర్వాత వారి వెన్నులో వణుకు పుట్టించింది. మావోయిజంపై ఉక్కుపాదం మోపుతామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో భయపెట్టింది. ఆ హెచ్చరికలను మావోయిస్టులు లైట్ తీసుకోవడంతో యాక్షన్ ప్లాన్ అమల్లోకి తెచ్చింది. ఇప్పటి వరకు ప్రభుత్వాన్ని భయపెట్టిన మావోలు.. ఇపుడు వాళ్లనే ప్రభుత్వం భయపడే స్థితికి తీసుకొచ్చింది. ఇంతకీ మన దేశంలో మావోల శకం ముగిసినట్టేనా.. వారికి నూకలు చెల్లినట్టేనా..కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆపరేషన్ కగార్ చేపట్టిన భద్రతా బలగాలు అడవులను జల్లెడపట్టింది. కనిపించిన మావోలను కనిపించనట్టుగా మట్టుబెట్టింది. ఆపరేషన్ కగార్... సత్ఫలితాలనిచ్చింది. మావోయిస్టు ఉద్యమంలో తలపండిన ఉద్ధండులు సైతం స్వచ్ఛందలొంగుబాటుకు దారితీసింది. దీంతో ఆ ఉద్యమం కనుమరుగైపోయింది. మావోయిస్టు ఉద్యమం రక్తాక్షరాలతో చరిత్రగా నిలిచిపోయింది. ఒకటే లక్ష్యం... భారత దేశంలో మావోయిస్టు ఉద్యమాన్ని కనుమరుగు చేయాలి. ఉద్యమంలో ఉన్నవారిని జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చి కొత్త జీవితాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. దీంతో తుపాకి వీడండి.. అడవుల్లో అజ్ఞాతం లోంచి జనజీవన స్రవంతిలో కలవండి అనే పిలుపుతో వెనుకాడిన మావోయిస్టులు.ఎన్ కౌంటర్ల తర్వాత స్వచ్ఛంద నిర్ణయంతో మనసు మార్చుకున్నారు. దీంతో మంచి నిర్ణయం తీసుకుని ప్రజాజీవితంలో గడిపేందుకు సమ్మతించారు.మావోయిస్టు ఉద్యమం ఒక చరిత్ర సృష్టించింది. ఇది నిజం. ప్రజా పాలనలో ప్రజా ఉద్యమంగా పురుడుపోసుకున్న మావోయస్టుల పోరాటం ముగిసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అడవుల్లో అన్నలు... పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రం వాళ్లను మోకాళ్లపై నిలబెట్టిందనే చెప్పాలి. ఈ క్రెడిట్ అంతా కేంద్ర హోం మంత్రి అమిత్ షాకే దక్కుతుంది. భద్రతా బలగాలకు ఇచ్చిన స్వేచ్ఛతో పాటు పెరిగిన టెక్నాలజీని ఉపయోగించుకొని మావోయిస్టులను అష్ట దిగ్బంధనం చేశారు. మావోయిస్టు ఉద్యమంలో సుధీర్ఘకాలం పనిచేసిన అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, దామోదర్ , గంగన్న లొంగుబాటుతో మావోయిస్టు ఉద్యమం ముగిసిందనే చెప్పాలి. మావోయిస్టు పార్టీ చరిత్రలోనే ఇది అత్యంత కీలక లొంగుబాటుగా చెప్పవచ్చు.. మునుపెన్నడూ లేని రీతిలో ఒకేసారి నలుగురు అగ్రనేతలు జనజీవన స్రవంతిలో కలిశారు. పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీ అయిన పొలిట్‌బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ ఎలియాస్ కుమ్ముదాదా , కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్ , తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్ , రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్న డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. దేవ్‌జీ, సంగ్రామ్‌లకు రూ.25 లక్షల చొప్పున.. మిగిలిన ఇద్దరికీ రూ.20 లక్షల చొప్పున పునరావాసం చెక్కుల్ని అందించారు. రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయారు. మావోయిస్టులు ప్రభావం ఉన్న మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విప్లవాత్మ మార్పులు చోటుచేసుకున్నాయి. మావోయిస్టుల అగ్రనేతలు ఒక్కొక్కరుగా... తమ అనుచరగణంతో పోలీసు ఉన్నతాధికారుల ఎదుట లొంగిపోయారు.నక్సలైట్ల ఘాతుకానికి బలైన వారిలో అత్యధికులు పోలీసులు కాగా? పోలీసులకు సమాచారం అందించారని ఇన్ ఫార్మర్లపేరుతో అమాయకులను దారుణంగా కాల్చిచంపేశారు మావోలు. ఈ దారుణాలతో ప్రభుత్వాలనే కాదు.. అడవీ ప్రాంత ప్రజానీకాన్ని మావోలు భయపెట్టారు. గ్రామాల్లో ఉన్నవారు భయపడుతూ.. నక్సలైట్లకు ఆశ్రయిం కల్పించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అన్ని సౌకర్యాలను సమకూర్చాలి. సమీప బ్యాంకులను దోపిడీ చేయడం, పారిశ్రామిక వేత్తలను, పెద్ద పెద్ద భూ స్వాములను, కాంట్రాక్టర్లను, రాజకీయ నాయకులను బెదిరించి ఆర్థిక వనరులు సమ కూర్చుకునేవారు. మాటవినకుండా.. చందాలు ఇవ్వని వారిని ప్రాణాలు తీసే విషయంలో వెనుకాడేవారు కాదు. మావోయిస్టుల మాట వింటేనే జీవితం.. వ్యతిరేకిస్తే మరణమే శాసనంగా అమలుచేశారు. వరుసగా జరిగిన పరిణామాలతో మావోయిస్ట్ అగ్ర నాయకురాలు పోతుల కల్పన అలియాస్ సుజాతక్క... పొలిట్ బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్... కేంద్ర కమిటీ సభ్యులు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న... అగ్ర నాయకులంతా వరుసగా సుమారు 210 మంది మావోయిస్టులు పోలీసులకు ఆయుధాలు అప్పగించి లొంగిపోయారు. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ తెలంగాణకు చెందినవారే. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఈయన మావోయిస్ట్ ఉద్యమంలో ప్రవేశించి అంచెలంచెలుగా అగ్ర స్థానానికి చేరుకున్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పిలుపుతో తుపాకీని పక్కనపెట్టి... అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గడగడలాడించిన మావోయిస్టు ఉద్యమం కనుమరుగైపోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆంక్షలు... అడవుల్లో గాలింపు చర్యలు... ఆపరేషన్ కగార్ అద్భుత ఫలితాలను ఇచ్చిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇకనుంచి అడవుల్లో తుపాకుల అలజడి వినపడదు. ఎదురు కాల్పులు జరగవు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు హెచ్చరికలుండవు.. అడవుల్లో ఎదురుకాల్పుల్లేని ప్రశాంత వాతావరణం నెలకొల్పాలనుకున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరిందనే అభిప్రాయం పోలీసుల్లో వ్యక్తమవుతోంది.



# నేతన్నల కుటుంబాల్లో వెలుగులు

- నేటి నుంచి ఉచిత విద్యుత్ అమలు
- మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు
- మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్
- ఏడాదికి రూ.150 కోట్ల వ్యయం
- మర మగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా
- రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్లు, మినీ కస్టర్ల ఏర్పాటు
- ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్
- నేతన్నల గౌరవప్రద జీవనమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది.. నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగించేలా ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరో పరిశ్రమ అభివృద్ధికి పాలసీలు తీసుకొస్తోంది. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో చేనేత రంగానికి అండగా నిలిచారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తూ వస్తున్నారు. నూతన టెక్స్ టైల్స్ పాలసీలు అమలు చేయడం, మెగా క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షా నాలుగు వేల చేనేతల కుటుంబాలకు మేలు కలిగే ఉచిత విద్యుత్ పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఈ పథకం ద్వారా ఏటా రూ.150 కోట్ల భారం ప్రభుత్వంపై పడనుంది.

**కూటమి రాకతో చేనేతకు మహర్దశ**

జగన్ ప్రభుత్వ తీరుతో పూర్తిగా నిర్వీర్యమైపోయిన చేనేత రంగానికి 2024లో సీఎం చంద్రబాబు ఏర్పాటుతో మహర్దశ ప్రారంభమైంది. నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. చేనేతలకు త్రిఫ్ట్ కింద ప్రభుత్వ వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచారు. ఈ పథకం కింద ప్రతి బడ్జెట్ లోనూ రూ.5 కోట్లు చొప్పున్న కేటాయిస్తూ వస్తున్నారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నారు. స్మాల్ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం (ఎస్.డి.పి.) కింద 10 చిన్న క్లస్టర్లను మంజూరు చేశారు. 15 శాతం రాయితీపై నూలు సబ్సిడీ పథకం అమలు చేస్తున్నారు. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందజేశారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా చర్యలు తీసుకుంటూ, రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నారు. 2024 ఏప్రిల్ నుంచి 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు రూ.78.73 కోట్ల నగదు పరపతి సౌకర్యం కల్పించాం. నేతన్నల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనిలో భాగంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నాం. గత వైసీపీ ప్రభుత్వం కంటే అదనంగా రూ.వెయ్యిలు ఇవ్వనున్నారు. చీరాలలో నేతన్నల ఆదాయంతో పాటు చేనేత ఉత్పత్తుల పెంపుదలకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్(ఎన్ఆర్ఎల్ఎం) కింద రూ.4.17 కోట్లు మంజూరయ్యాయి. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి)లో భాగంగా ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నారు. పిఠాపురంలో రూ.12 కోట్లు, మంగళగిరిలో రూ.22.35 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టుల ఏర్పాటు చేయబోతున్నారు. రాష్ట్రంలో చిన్న క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం(ఎస్.సి.డి.పి)లో భాగంగా రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను మంజూరయ్యాయి. సహాయక క్లస్టర్లతో పాటు ఇతర క్లస్టర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా క్లస్టర్లు ఏర్పాటు చేసున్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం ముడి సరుకులపై సబ్సిడీ, నెట్ ఫండ్ అందజేస్తూ, ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నారు. పనిముట్ల కొనుగోలుకు 90 శాతం వరకు సబ్సిడీతో అందజేస్తున్నారు.

**నేతన్నలకు గౌరవప్రద జీవనమే లక్ష్యం**

గత ప్రభుత్వ తీరు వల్ల ఆప్కో నష్టాల్లో కూరుకుపోయింది. ఆప్కో పేరుతో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.120 కోట్లను గత ప్రభుత్వం తీసుకొచ్చి, పక్కదారి పట్టించింది. దీనివల్ల ఆప్కో సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ఆప్కోను గాడిలో పెడుతున్నాం. చేనేత సహకార సంఘాల బకాయిలను చెల్లిస్తున్నాం. చేనేత వస్త్రాలపై ఆప్కో, చేనేత సంఘాలకు జీఎస్టీ మినహాయింపు చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నాం. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతో కూడిన జీవనం సాగించడంకోసం ఎన్ని కోట్లయినా వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

# జెడ్పీలో భారీగా వసూళ్లు..?



- సీఈఓలకు ఆత్మీయ వీడ్కోలు పేరుతో వసూళ్లు
- క్యాడర్ల వారీగా టార్గెట్లు పెట్టి మరీ బలవంతపు వసూళ్లు
- చందాల డబ్బుతో సత్కారమా?
- డబ్బులు ఇచ్చేందుకు ఇష్టం లేక.. సన్మాన కార్యక్రమానికి డుమ్మా కొట్టిన కొందరు ఉద్యోగులు

అనంతపురం – సూర్య వాస్తవం :

అనంతపురం జెడ్పీలో బలవంతపు వసూళ్లు దుమారం రేపుతోంది. సీఈఓగా పని చేసిన శివ శంకర్ బదిలీ కాగా, పదోన్నతిపై సీఈఓగా మంగళవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన సీఈఓ సుధాకర్ రెడ్డి సాయంత్రానికి రిటైర్డ్ అయ్యారు. ఇద్దరికీ కలిపి సాయంత్రం ఆత్మీయ వీడ్కోలు ఇవ్వాలని జెడ్పీలో కొందరు నిర్ణయించారు. అక్కడి దాకా మంచిదే. అయితే సన్మానం పేరుతో క్యాడర్లను బట్టి రేటు నిర్ణయించి బలవంతపు వసూళ్లకు పాల్పడటం అనేక విమర్శలకు తావిస్తోంది. స్వచ్ఛందంగా డబ్బు వసూలు చేయడం వీరు. ఇచ్చినంత, తోచినంత ఇచ్చిన డబ్బు తీసుకోవడంలో తప్పు లేదు. అయితే ఒక్కొక్కరి నుంచి కనీసం రూ.1500 నుంచి రూ.3 వేల వరకు బలవంతంగా వసూలు చేయడంపై కొందరు అభ్యంతరం తెలిపారు.

**సీఈఓ శివ శంకర్.. ఓ డమ్మీ సీఈఓ ..!**

శివ శంకర్ సీఈఓగా వచ్చినప్పటి నుంచి పెద్దగా ప్రభావితం చేసిందేమీ లేదు. ఉద్యోగులను కలుపుకొని పోలేదు. ఒంటెద్దు పోకడలతో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. దీంతో ఆయన ఉద్యోగుల పాలిట కంటగింపయ్యారు. ఈ పరిస్థితుల్లో ఆయన ఎప్పుడెప్పుడు బదిలీ అవుతారా అని ఉద్యోగుకు ఎదురు చూసారు. క్షణం రానే వచ్చింది. అయితే తమ నుంచి స్వచ్ఛందంగా ఎంతోకొంత డబ్బు ఇమ్మంటే ఇస్తామని, టార్గెట్లు పెట్టి మరీ బలవంతపు వసూళ్లు ఏంటని కొందరు ఉద్యోగులు ప్రశ్నించారు. ఈ అంశం చర్చనీయాంశమైంది.

## చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్

# ట్రస్ట్ సేవలపై సీఎం చంద్రబాబు ప్రశంస

- పార్టీ బలోపేతానికి కార్యాచరణపై దిశానిర్దేశం
- కార్యకర్తల సేవలకు సీఎం కృతజ్ఞతలు
- ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరుకు ప్రశంసలు
- గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సహాయం, తాగునీటి సరఫరా, ఉపాధి శిక్షణలపై వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి



**పెళ్లకూరు – సూర్య వాస్తవం :** గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ కార్యకలాపాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తిగా వివరాలు తెలుసుకున్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను మేనేజింగ్ ట్రస్టీ గౌరిశంకర్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల సంక్షేమం కోసం ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి అభినందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ట్రస్ట్ సీఈఓ పెనుబల్లి సీతారామ నాయుడు కూడా పాల్గొన్నారు. పెళ్లకూరు ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ ట్రస్ట్ వైద్య, సామాజిక, పర్యావరణ మరియు ఉపాధి రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతోంది. గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తోంది. ఎండాకాలంలో గ్రామాల్లో తాగునీటి కొరత తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నారు. వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొనే నీటి సమస్యను తగ్గించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. అలాగే కంటి సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఉచితంగా వైద్య సహాయం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన రోగులను తిరుపతిలోని ఆసుపత్రులకు ఉచితంగా తీసుకెళ్లి అక్కడ వైద్యుల ద్వారా శస్త్రచికిత్స చేయించి తిరిగి సురక్షితంగా గ్రామాలకు తీసుకొస్తున్నారు. ఆపరేషన్ అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ రహదారుల ఇరువైపులా పెద్ద ఎత్తున చెట్లను నాటిస్తున్నారు. పచ్చదనం పెంపుతో పాటు భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యతకు ఇది దోహదం చేస్తుందని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా తక్కువ ఖర్చుతో కళ్యాణ మండపాన్ని కూడా ట్రస్ట్ అందుబాటులో ఉంచింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు తక్కువ వ్యయంతో వివాహాలు మరియు ఇతర కుటుంబ కార్యక్రమాలు నిర్వహించుకునేలా ఈ సదుపాయం కల్పించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నారు. డ్రైవింగ్ నేర్చుకున్న యువకులు ఉద్యోగాలు పొందేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతోందని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు మగ్గం వర్క్, కుట్టు మిషన్ శిక్షణలను కూడా అందిస్తున్నారు. ఇక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వివిధ రకాల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ రక్త పరీక్షలు సహా అనేక వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందే అవకాశం ప్రజలకు కలుగుతోందని తెలిపారు. ఇలా పలు రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతూ చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ట్రస్ట్ సేవలను ప్రజలు అభినందిస్తున్నారు. ట్రస్ట్ ప్రతినిధులు సమాజానికి మరింత సేవ చేయాలనే లక్ష్యంతో భవిష్యత్తులో ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మేనేజింగ్ ట్రస్టీ గౌరీ శంకర్ తెలిపారు.

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in

# రాష్ట్రం అంటే రాజకీయం కాదు, ప్రజలు జగన్

## మాజీ సీఎం వైఖరిపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ - సూర్య వాస్తవం**

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి వైఖరి చూసిన తర్వాత అబద్ధానికి మోసానికి నయవంచనకు కుట్రకి ప్రతిరూపం అని అన్నారు మనసులో ఒక దుర్మార్గపు ఆలోచన పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రం అంటే రాజకీయమే కనబడుతుంది. తప్ప రాష్ట్రమంటే ప్రజలు కుటుంబాలు వారి ఆశలు, ఆలోచనలు, ఆకాంక్షలు, ఎక్కడా కనబడ లేదు. రాజకీయ కోణంలోని రాష్ట్రం రాజధాని గురించి జగన్మోహన్ రెడ్డి చేసిన ఆలోచనలు ఏరకంగా ఉన్నాయో మన కళ్ళ ముందు కనబడుతున్నాయి. ఈ రకమైన ఆలోచనలతో జగన్మోహన్ రెడ్డి మాటలు మారుస్తూ ఉంటే ఈ రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఏ పారిశ్రామికవేత్త అయినా రావడానికి భయపడుతు న్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన కుట్రలను ప్రజలకి సమాజానికి తెలియజేయాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రోజులు ఒక్క ప్రాజెక్ట్ అయినా కట్టగలిగార అని ప్రశ్నించారు. మూడు రాజధానులు పేరుతో ఆంధ్రప్రదేశ్ కు నష్టం చేశారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జగన్ పై ధ్వజమెత్తారు.

# వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్




**శింగనమల - సూర్య వాస్తవం :** శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన షేక్ షాను జనాబ్ షేక్ హాజీ బషీర్ గార్ల పుత్రిక నూర్-ఎ-చెష్మి వివాహానికి 10,000 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు నా వంతు ఆర్థిక సహాయం అందించడం లో ఎంతో సంతోషకరం ఆనందంగా ఉంటుందని వారివైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని దండు శ్రీనివాసులు తెలియజేశారు. పదివేల రూపాయలు అందుకున్న అమ్మాయి తల్లిదండ్రులు దండు శ్రీనివాసులకి ధన్యవాదాలు తెలుపుకున్నారు

# ప్రైవేటీకరణ నుండి విద్యుత్ సంస్థలను కాపాడుకుందాం..

## - విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని , రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని

## కరపత్రం విడుదల చేసిన విద్యుత్ సంఘం నాయకులు

**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోనే గఫూర్ డ్రైవింగ్ స్కూల్‌సో మంగళవారం సిఐటియు అనుబంధం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (హెచ్-176)రాష్ట్ర ఉపాధ్యక్షులు కే,శ్రీనివాసులు, సిఐటియు పులివెందుల డివిజనల్ కార్యదర్శి గఫూర్ కరపత్రం విడుదల



చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ "విద్యుత్ రంగ ప్రైవేటీకరణ దుష్ప్రభావాలు- సంస్థలో కాంట్రాక్ట్ కార్మికుల విలీనం లాభాలు" అనే అంశంపై సదస్సు జరుగుతుంది కావున విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరూ దీని హాజరై జయప్రదం చెయ్యాలని కోరారు. యు.టి.ఎఫ్ భవన్, ఎస్.వి.డిగ్రీ కాలేజీ దగ్గర, బాలాజీనగర్, కడప.తేది : 8.4.2026, (బుధవారం) సమయం: ఉ॥ 10గం॥లకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పులివెందుల సబ్ డివిజన్ కార్యదర్శి చంద్రమౌళి,విద్యుత్ సబ్ డివిజన్ నాయకులు పంపారాయుడు,డి.అనిల్ కుమార్,ఉపేంద్ర పాల్గొన్నారు.

# సాగు, తాగు నీటిని విడుదల చేయించండి

## - సానుకూలంగా స్పందించిన అజ్జుగుట్టు రఘునాథరెడ్డి

**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె మండ లంలోని అమ్మగారి పల్లె గ్రామానికి చెందిన పలువురు కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు మంగళవారం వేంపల్లె టీడీపీ ఇన్చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డిని మర్యాదపూర్వకంగా



కలిసి గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న నీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వెంటనే నీటిని విడుదల చేయాలని విన్నవించారు. తమ గ్రామానికి సాగు, తాగు నీటి అవసరాల దృష్ట్యా తక్షణమే నీటిని విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. గ్రామస్థుల విన్నపంపై అజ్జుగుట్టు రఘునాథరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకున్న ఆయన, రేపటి నుంచే నీటిని విడుదలకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. తమ సమస్యను విన్న వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు గాను గ్రామ ప్రజలు రఘునాథరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాయర్ ఈశ్వర్ రెడ్డి, గౌరి శంకర్ రెడ్డి, శివ, చంద్ర ఓబుల్ రెడ్డి మరియు గ్రామానికి చెందిన ఇతర పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అమలు చేయాలి

## - బుడ్డ శనిగ రైతుల ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలి
## - మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలి
## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె సూర్య వాస్తవం**

డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఆ పథకం కింద డ్వాక్రా సంఘాల మహిళలకు ఇవ్వాల్సిన వడ్డీని వెంటనే విడుదల చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తులసి రెడ్డి వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా సంఘాల మహిళలకు 5 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చేదని, దీనివలన రాష్ట్రంలో మహిళలు మహారాణులుగా జీవించారని అన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చాక దీనిని ఐదు లక్షల రూపాయల నుండి మూడు లక్షల రూపాయలకు తగ్గించిందని తులసి రెడ్డి గుర్తు చేశారు. 2023 -24 ఆర్థిక సంవత్సరంలో అది కూడా విడుదల చేయలేదు. తాము అధికారంలోకి వస్తే స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను మూడు లక్షలు రూపాయల నుండినుండి పది లక్షల రూపాయల వరకు పెంచుతామని కూటమి పార్టీలు మేనిఫెస్టోలో హామీ ఇచ్చాయి. డాక్రా మహిళలు నమ్మి ఓట్లు వేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక హామీని పూర్తిగా విస్మరించింది. 2024 -25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పథకం కింద ఒక్క పైసా కూడా డ్వాక్రా సంఘాల ఖాతాలకు ప్రభుత్వం జమ చేయలేదు. డ్వాక్రా సంఘాల మహిళలు గ్రామీణ బ్యాంకులో 13 శాతం వడ్డీని,మిగతా బ్యాంకుల్లో 12 శాతం వడ్డీని చెల్లించాల్సి వస్తోంది.వడ్డీ భారంతో డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా చితికి పోతున్నారు. కాంగ్రెస్ హయాంలో మహారాణులుగా వెలిగిన డాక్రా మహిళలు కూటమి పాలనలో మహా రుణగ్రస్తులుగా తయారయ్యారు అని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన వడ్డీ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని తులసిరెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**బుడ్డ శనిగ రైతుల ఖాతాల్లో జమచేయాలి**

కడప జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం 21 కొనుగోలు కేంద్రాలలో మార్ఫెడ్ ద్వారా 3632 మంది రైతుల వద్ద నుండి 15501 మెట్రిక్ టన్నుల బుడ్డ శనిగను క్వింటాలకు 5875 రూపాయల కనీస మద్దతు ధరతో కొనింది. కొని దాదాపు 40 రోజులైంది. రైతుల ఖాతాల్లో 91 కోట్ల రూపాయలు జమ చేయాలి. కానీ ఇంతవరకు కేవలం 9 కోట్ల రూపాయలు మాత్రమే జమ చేసింది. ఒకవైపు వరి ధాన్యం విషయంలో 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం బుడ్డ శెనగ రైతుల విషయంలో ఇంత ఆలస్యం ఎందుకు చేస్తున్నదని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బుడ్డ సెనగ రైతుల ఖాతాల్లో వాళ్లకు చెల్లించాల్సిన డబ్బులు వెంటనే జమ చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవాలి.**

2025- 26 రబీ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 12,07,500 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట వేశారు.37.61 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చింది. ఒక్కొక్క ఎకరాకు దాదాపు 40 వేల నుంచి 50 వేల వరకు ఖర్చయింది. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలకు రు 2400. కానీ వ్యాపారులు క్వింటాలకు రు 1500 నుంచి రు 1700 వరకు మాత్రమే కొంటున్నారు. దీనివలన రైతులు ఒక్కొక్క క్వింటాలు మీద దాదాపు 900 రూపాయలు నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాలు తెరిచి రైతులను ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం శోచనీయం.ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ప్రభుత్వం మార్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మధుసూదన్ రాజు

## - నిత్య కృషివలుడు చల్లగాలి
## - పదవీ విరమణ సభలో ఎంఈఓలు



**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం**

ఉపాధ్యాయుడు చల్లగాలి మధుసూదనరాజు ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని కదిరి మండల ఎంఈఓ చిన్నికృష్ణ పేర్కొన్నారు. హిందీ పండిట్ గా మధుసూదన్ రాజు కదిరి మండలం పట్నం హైస్కూల్లో పనిచేస్తూ మంగళవారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా హై స్కూల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఎంఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మధుసూదన రాజు కుటుంబ సభ్యులతో పాటు బంధువులు మిత్రులు శ్రేయో భిలాషులు తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన్ రాజు ఉపాధ్యాయుడిగా ఎక్కడ పనిచేసిన తన వృత్తి తో పాటు తన వద్ద చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధిపై దృష్టి సారించి వారి ఎదుగుదల కోసం నిరంతరం సలహాలు సూచనలు ఇస్తూ వారి అభ్యున్నతికి కృషి చేసిన ఘనత చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నిరంతరం విద్యార్థిని విద్యార్థులు ఏం చదువుతున్నారు ఎలా చదువుతున్నారు అంటూ వారి తల్లిదండ్రులను కూడా అడిగి తెలుసు కుంటూ వారు ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడేంతవరకు వదలకుండా వారిపైన శ్రద్ధ వహించడం విద్యా వ్యవస్థలో ఇలాంటి ఉపాధ్యాయులు చాలా అరుదుగా ఉంటారని ఆయన సేవలను కొనియాడారు. ఒకానొక దశలో విద్యార్థిని విద్యార్థులపై



తల్లిదండ్రులు కూడా దృష్టిస్తారించలేకపో యినప్పటికీ మధుసూదన్ రాజు మాత్రం వారి పైన ఎప్పటికప్పుడు నిఘావంచి వారి కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు అందువల్ల ఉద్యోగాలలో స్థిరపడిన విద్యార్థులు కూడా మధుసూదన రాజు పదవి విరమణ కార్యక్రమానికి హాజరై ఆయన సేవలను అందరికీ తెలియచేయడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ నిత్యం విద్యార్థిని విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే వారికి మంచి సూక్తులు చెబుతూ వారికి తల్లితండ్రుల కంటే అండగా నిలిచి వారి ఉన్నత చదువుల కోసం దారి చూపాడని పేర్కొన్నారు. పేరుకు ఉపాధ్యాయుడు అయినప్పటికీ పీహెచ్డీలో డాక్టరేట్ తీసుకొని అందరికీ ఆదర్శంగా నిలవడం అందరి మన్ననలు పొందడం ఆయనకే సాధ్యమని మధుసూదన్ రాజు సేవలను కొనియాడారు. తమ గురువు పదవీ విరమణ సందర్భంగా మధుసూదన్ రాజు వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు కూడా కార్యక్రమానికి హాజరై గురువుకు తమ వంతు సన్మానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు.

అనంతరం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల హెడ్మాస్టర్ భాస్కర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కదిరి మండల జడ్పిటిసి రాధాబాయి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్డప్పరెడ్డి ఎస్ఎస్బీఎన్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రాజు ఎంఈఓ ఓబుల్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు సుందరమోహన్ రెడ్డి హైస్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబం లక్ష సాధనలో మాజీ సర్పంచ్ ఉమాదేవి సేవలకు గుర్తింపు రావడం హర్షనీయం

## టీడీపీ నాయకులు సింగారెడ్డి జయచంద్రారెడ్డి





**వేంపల్లె - సూర్య వాస్తవం :** కడపలో జరిగిన ఎంబీకె (మార్గదర్శి బంగారు కుటుంబాలు) 10-20 -- స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో బంగారు కుటుంబాలకు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి ఉమాదేవి అందించిన సేవలకు గాను కడప జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ సవిత చేతుల మీదుగా ప్రశంసా పత్రంను అందుకోవడం అభినందనీయమని వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్, టీడీపీ నాయకులు సింగారెడ్డి జయచంద్రారెడ్డి తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి, వారిని 'బంగారు కుటుంబం'గా మార్చే బాధ్యత తీసుకున్న భూమిరెడ్డి ఉమాదేవి ప్రతి ఒక్కరికి ఆదర్శ నీయమని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా జీరో పావర్టీ లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ4 విధానం పేదల జీవితాలను మారుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం లక్ష్యం కేవలం సంక్షేమం మాత్రమే కాదని, ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి 'బంగారు కుటుంబం'గా తీర్చిదిద్దడమేనని సింగారెడ్డి జయచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

## - ప్రపంచంలో మానవ మనుగడ ప్రమాదం లో పడింది

## - యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో నగరంలో శాంతి ర్యాలీ







**అనంతపురం - సూర్య వాస్తవం :** ప్రపంచంలో మానవుల మనుగడ ప్రమాదంలో పడిందని యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్, రాష్ట్ర మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ఎమ్మెల్సీ గేయానంద్ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న ఈద్గా మసీద్ నుంచి యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుత క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాల నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అమెరికా తన సామ్రాజ్యవాదంతో ఇరాన్ పై చేస్తున్న యుద్ధం వల్ల ప్రపంచంలో మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని వారు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో నేడు అనేక ఇబ్బందు లతో ప్రజలు జీవనం సాగించాల్సిన పరిస్థితికి అమెరికా సామ్రాజ్యవాదమే ప్రధాన కారణం అంటూ వారు మండి పడ్డారు. ఈ సందర్భంగా అమెరికా సామ్రాజ్యవాదా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ పెద్ద ఎత్తున నినదించారు. నేడు సమాజంలో నిత్యవసర సరుకులు అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందని దీంతో దీనిని నివారించేందుకు యుద్ధం ఆపడమే ప్రధాన అంశమని దీనిని గుర్తించాలని వారు పిలుపునిచ్చారు. కేవలం తమ సామ్రాజ్యవాదంతో ప్రపంచంలోని మానవు లందరినీ ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని మండిపడ్డారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అక్కడి ప్రజలు కూడా యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ అమెరికా చేస్తున్న యుద్ధాన్ని పూర్తిగా నిలుపుదల చేయాలని కోరారు. అమెరికా తన సామ్రాజ్యవాద కాంక్షతో ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీను అత్యంత దుర్మార్గంగా పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. సామ్రాజ్య వాదంతో సాధించిందేమీ లేదని ఐక్యరాజ్యసమితి చట్టాలను కూడా పూర్తిగా ఉల్లంఘించి ప్రపంచంలోనే మానవుల మనుగడ అత్యంత ప్రమాదంలో నెట్టివేసే వ్యవహారాన్ని ప్రపంచ ప్రజలందరూ తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ మొహమ్మద్ వసీం సలీం, రాష్ట్రముతవల్లిలా సంఘం అధ్యక్షులు కే ఎం షకీల్ షఫీ, రాష్ట్ర మైనార్టీ విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాదా గాంధీ, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, న్యూ డెమోక్రసీ లీడర్ ఇండ్ల ప్రభాకర్ రెడ్డి , లిబరేషన్ లీడర్ వేమన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్ల బేగ్, మాజీ గ్రంధాలయ చైర్మన్ గౌసేమోహిద్దీన్, మెహఫిల్ తాజ్ ,మదార్, డాక్టర్ సదాశివ రెడ్డి, బాబాషా, అల్లీపీరా , ఆసిఫ్, హాజీపీరా, హసన్,కొర్రపాడు హుస్సేన్ పీరా, లింగమయ్య, రమణయ్య, రామిరెడ్డి, ఓ నల్లప్ప, వలి, ఐఎంఎం భాష, ఏ వన్ రఫీ, మహబూబ్ బాషా, జావీద్, షంషుద్దీన్, బాషా, ఖాజి జాహిద్ హుస్సేన్, శర్మాస్, ఖాసీం సాబ్ ,వేముల నదీమ్ అహ్మద్, హబీబుల్లా, బాబా సలాం, హసీనా,కమక్క,వివిధ ప్రజా సంఘాల నాయకులు కమ్యూనిస్టు పార్టీ నేతలు వామపక్ష నేతలు మహిళలు విద్యార్థులు విద్యార్థి సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

## - 14 ఏళ్ల అపరిమిత సేవతో వీడ్కోలు

## - లింగాల మండలం తహశీల్దార్ వి.రామచంద్రుడు

## - సీనియర్ అసిస్టెంట్ డాక్టర్ వై రామ గంగారెడ్డి యాదవ్



**లింగాల - సూర్య వాస్తవం :** ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదు అన్న సత్యాన్ని మరోసారి గుర్తు చేస్తూ, లింగాల మండలం తాసిల్దార్ బి. రామచంద్రుడు ఒక మంచి ఉద్యోగి వెళ్లిపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. పెద్దకూడాల వీఆర్వోగా పని చేస్తూ, లింగాల మండలం రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఆర్ఐగా విధులు నిర్వహించిన డాక్టర్ వై. రామ గంగారెడ్డి యాదవ్ సీనియర్ అసిస్టెంట్ పదోన్నతి పొంది సింహాద్రిపురం మండలం తాసిల్దార్ కార్యాలయంలో విధులు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సహచర ఉద్యోగులు ఆయనకు హృదయపూర్వక వీడ్కోలు సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బి.రామచంద్రుడు మాట్లాడుతూ, “లింగాల మండలం ఒక మంచి ఉద్యోగస్తుని కోల్పోయింది. ఒకే మండలంలో 14 సంవత్సరాలు నిరంతరాయంగా పని చేయడం అంత సామాన్య విషయం కాదు. నాయకులతో గానీ, ప్రజలతో గానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయానుకూలంగా, స్పష్టతతో, అందరికీ దగ్గరగా ఉంటూ మండలంలో మంచి పేరు తెచ్చుకు న్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. వీడ్కోలు సమా వేశంలో మాట్లాడిన సీనియర్ అసిస్టెంట్ డాక్టర్ వై. రామ గంగారెడ్డి యాదవ్, “లింగాల మండలం ప్రజలు, నాయకులు, సహచరులు ఇచ్చిన అపారమైన అభిమానం, ఆదరణను ఎన్నటికీ మరువ లేను. 14 సంవత్సరాలు ఒకే మండలంలో పని చేయడం అనేది అరుదైన అదృష్టం. ఏ ఉద్యోగికీ ఇంత కాలం ఒకే చోట పని చేయడం సాధ్యం కాదు. ఇక్కడి నాయకులు, ప్రజల అభిమానంతో ఎలాంటి మచ్చ లేకుండా, వారికి దగ్గరగా ఉంటూ విధులు నిర్వహించగలిగాను. ఈ ప్రాంతం వదిలి వెళ్లాలంటే బాధగానే ఉంది, కానీ ఉద్యోగ బాధ్యతలు తప్పవు. ఇక్కడి సిబ్బంది అందించిన పూర్తి సహాయ సహకారాల వల్లే ఇంత కాలం సునాయాసంగా పని చేయగలిగాను. కొత్త మండలంలో కూడా నాయకులు, ప్రజల అభిమానంతో, సహచరులతో కలిసి మంచి సేవ చేస్తాను” అని హృదయపూర్వకంగా చెప్పారు.

### గుత్తిలో గ్యాస్ కొరత పై తప్పు డు ప్రచారాలు చేస్తే

# చర్యలు త ప్పవు

### డీఎస్పీ శ్రీనివాసులు



**గుత్తి - సూర్య వాస్తవం:**

గుత్తి పట్టణంలో గ్యాస్ కొరత ఉందన్న తప్పుడు ప్రచారాల పై గుంత కల్లు డీఎస్పీ శ్రీనివాసులు తీవ్రంగా స్పందించారు. మంగళవారం గుత్తి సీ ఐ కార్యాలయంలో గుత్తి సీఐ రామా రావు,ఎస్ఐ సురేష్‌లతో కలిసి నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆ యన మాట్లాడారు.గుత్తిలో గ్యాస్ కొరత లేదని,గత మూడు వారాల్లో గ్యాస్ ఏజెన్సీలు సుమారు 19 వేల సిలిండర్లు పంపిణీ చేశాయని ఆయ న తెలిపారు.ఇటీవల తొండపాడు గ్రామానికి చెందిన ఓ మహిళ ఆత్మ హత్యాయత్నం చేసిన ఘటనను కొందరు గ్యాస్ కొరతకు ముడిపెట్టి సామాజిక మాధ్యమాల్లో మరియు కొన్ని వార్తా మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమన్నా రు.ఆ మహిళ కుటుంబ సమస్యల కారణంగానే ఈ ఘటన చోటు చేసుకున్నదని,దీనిని అంతర్జాతీయ పరి స్థితులు లేదా గ్యాస్ కొరతతో అను సంధానం చేయడం పూర్తిగా అసత్య మని ఆయన స్పష్టం చేశారు.ఈ వి షయంపై పోలీసులు,రెవెన్యూ సి బ్బంది విచారణ జరిపి మహిళ ప్రా ణాపాయం లేదని నిర్ధారించడంతో పాటు,ఆ కుటుంబానికి తక్షణమే గ్యాస్ సిలిండర్ అందజేసినట్లు తె

### ప్రతి ఉద్యోగి బదిలీ తప్పనిసరి

### - ఉపాధ్యాయుల బృందం ఘనంగా వీడ్కోలు సన్మానం

**సింహాద్రిపురం - సూర్య వాస్తవం**



సింహాద్రిపురం మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ఎల్ ఎఫ్ ఎల్ గా విధులు నిర్వహిస్తున్న రామ సుబ్బారెడ్డి మంగళవారం పదవి విరమణ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ఖాదర్ భాషా, శారద హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 42 సంవత్సరాలు గా ఉపాధ్యాయ వృత్తి లో ఉంటూ వేల మందికి విద్యా బోధన చేసి ,ముఖం పై చిరునవ్వు తో వయసు తో సంబంధం లేకుండా అందరితో కలివిడిగా ఉంటూ నవ్వుతూ నవ్విస్తూ విలువైన సూచనలు , సలహాలు ఇస్తూ అందరికీ ఆదర్శ ప్రాయులు , అజాత శత్రువు ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి రామసుబ్బారెడ్డి అని పేర్కొన్నారు. పదవీ విరమణ చేయబోతున్న సందర్భంగా ఉపాధ్యాయులకు , విద్యార్థులకు చేసిన సేవలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ బాధాతప్త హృదయాలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా నాయకులు విశ్వనాథ్ రెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు అశ్వత్ రెడ్డి, రాజేశ్వరి, యాస్మిన్, అమర్నాథ్ రెడ్డి, లక్ష్మి మరియు బంధుమిత్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాయవరం రమేష్ బాబుకు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి

**వేంపల్లె సూర్య వాస్తవం :** వేంపల్లి వైశ్య వీధికి చెందిన రాయవరం గంగయ్య కుమారుడు రాయవరం రమేష్ బాబు అనారోగ్యంతో మంగళవారం స్వర్గస్తులయ్యారు. రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,నామా వినయ్ రమేష్ బాబు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. రమేష్ బాబు పవిత్రాత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు.రమేష్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**సింగారెడ్డి జయ చంద్రారెడ్డిని పరామర్శించిన తులసి రెడ్డి**

వేంపల్లి కు చెందిన ప్రముఖ తెలుగుదేశం నాయకుడు, వృషభా చలేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి ఇటీవల కాలికి ఇన్ఫెక్షన్ సోకి కడపలో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలిసిన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నామా వినయ్ మంగళవారం జయ చంద్రారెడ్డిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు.జయ చంద్రారెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మొక్కజొన్న, అరటి రైతులను ఆదుకోవాలి

### మొక్కజొన్న పంటను పరిశీలించిన

### కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**దువ్వూరు - సూర్య వాస్తవం :** దువ్వూరు మండలం చల్ల బసాయపల్లిలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తూ, మొక్కజొన్న రైతులతో అవినాష్ రెడ్డి పంట నష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, మొక్కజొన్న, అరటి రైతుల పరిస్థితి దారుణంగా మారిందని, మొక్కజొన్న మద్దతు ధర 2400 ఉంటే రేటు 1400కి అమ్ముకోవాల్సి వస్తోందని,రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు..వెంటనే ప్రభుత్వం స్పందించాలి, వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలి, పక్క రాష్ట్రం తెలంగాణలో మొక్కజొన్నకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసారు. మన రాష్ట్రంలోనూ వెంటనే ఏర్పాటు చేయాలి,అరటి ధర కూడా దారుణంగా పడిపోయిందిటన్ను 2వేల నుంచి 3వేల ధర కూడా రావడం లేదు,ఇరాన్ యుద్ధం, ముంబై మార్కెట్లో అరటి అధికంగా రావడంతో ధర దారుణంగా పడిపోయింది,అరటి పంటను కనీసం టన్ను 10 నుంచి 12 వేల ధర వచ్చేలా కొనుగోలు చేయాలి,లేదంటే రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా పోతోంది, జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు సమస్యను తీసుకువెళ్లాలి,మొక్కజొన్న, అరటి రైతులను ఆదుకోవాలని కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు



**వేముల - సూర్య వాస్తవం:** వేముల ఎంపీడీవోగా పనిచేస్తున్న గంగాదేవి మంగళవారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవో గంగాదేవి ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి ఆయన సోదరుడు పేర్ల శేషారెడ్డి లు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదు అన్న సత్యాన్ని మరోసారి గుర్తు చేస్తూ, వేముల మండలం ప్రజలతో గానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయానుకూలంగా, స్పష్టతతో, అందరికీ దగ్గరగా ఉంటూ మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాదేవి మాట్లాడుతూ వేముల మండల నాయకులు, ప్రజల అభిమానంతో ఎలాంటి మచ్చ లేకుండా, వారికి దగ్గరగా ఉంటూ విధులు నిర్వహించగలిగాను. ఈ ప్రాంతం వదిలి వెళ్లాలంటే బాధగానే ఉంది, కానీ ఉద్యోగ బాధ్యతలు తప్పవు. ఇక్కడి సిబ్బంది అందించిన పూర్తి సహాయ సహకారాల వల్లే ఇంత కాలం సునాయాసంగా పని చేయగలిగాను. కొత్త మండలంలో కూడా నాయకులు, ప్రజల అభిమానంతో, సహచరులతో కలిసి మంచి సేవ చేస్తాను” అని హృదయపూర్వకంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వేముల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దారుల్ ఉలూమ్ ఇమ్ దాదియా మదరసాలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**రాయచోటి - సూర్య వాస్తవం:** మదరసా ఏ దారుల్ ఉలూమ్ ఇమ్ దాదియాలో విద్యార్థులు చేరెందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మదరసా ప్రిన్సిపాల్ ముఫ్తీ సయ్యద్ మాసూమ్ సాఖిబ్ ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం ఆయన రాయచోటి పట్టణంలోని పెద్ద మదరసా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ దారుల్ ఉలూమ్ ఇందాదియ మదర సా లో నూరాని ఖైదా, నాజిరాఖురాన్, హిబ్జ్, పార్సీ, దరసెనిజామి, మౌల్వీ కోర్సులలో చేరేందకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఉచిత భోజన, దుస్తులు, వైద్య,హాస్టల్ సౌకర్యం కల్పిస్తా మని తెలిపారు.దీనియత్ చదివే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సిలబస్ ప్రకారం హైస్కూల్ వరకు, ఓపెన్ స్కూల్ విద్యా బోధన చేసి పరీక్షలు రాయించి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం 9441432607, 9030272740, 8500962886పై మొబైల్ నెంబర్‌లలో సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు. ఈ సమావేశంలో ఖారిషాకిరుల్ల, మౌల్వీఅసద్,షహిన్షావలి బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలతో పోస్ట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


**- అర్బన్ సీఐకు వినితి పత్రాన్ని సమర్పించిన టిడిపి అభిమానులు**




**రాయచోటి-సూర్య వాస్తవం:** ప్రముఖుల పై సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ వేదికల్లో అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు, వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించే విధంగా కొంతమంది వ్యక్తులు మారు పేర్లతో పోస్టులు చేస్తున్నారని అలాంటి వ్యక్తులు పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ గేట్ కాంట్రాక్టర్ ఇర్షాద్, రాయచోటి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయగిరి మస్తాన్ లు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో వారు టిడిపి అభిమానులతో కలిసి వేరువేరుగా వినితి పత్రాలను సమర్పించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మొన్న పఠాన్ ఇషాద్ పేరుతో ఎవరో వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ వేదికగా చేసుకుని మా ప్రియతమ నాయకుడు రాష్ట్ర మంత్రి వర్యులు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అగౌరపరిచేలా పోస్ట్ చేశాడు. తీవ్ర మనస్థాపానికి గురి చెందిన మేము పఠాన్ ఇషాద్ పై కఠిన చర్యలు తీసుకొని అతడు మంత్రిని ఆగౌరవ పరుస్తూ పెట్టిన పోస్టును సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ నుండి ఆ వ్యాఖ్యల ను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన అర్బన్ సీఐ మాట్లాడుతూ అసభ్యకరమైన పోస్టులుచేయడం చట్ట విరుద్ధ మని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై కఠినమైన, చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని చెప్పారు. ఫేస్‌బుక్,వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలోతప్పుడు వార్తలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా అసభ్యకర పోస్టులు చేసినట్ల యితే గుర్తించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు.

## మహిళలకు పెయింటింగ్‌లో ఉచిత శిక్షణ





**ప్రొద్దుటూరు సూర్య వాస్తవం:** ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ భారతి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ రోడ్‌లో ఉన్న ముత్యాల అనూరాధ స్వగృహంలో మంగళవారం పలువురు మహి ళలకు ఉచితంగా పెయింటింగ్ లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాలకే పరిమితం అయిన ఫ్యాబ్రిక్, ఇచ్ వావ్, కలంకారి, టాన్ జోర్ , లిఫ్ట్ ఆఫ్ ఆర్ట్, కె పాట్ ఆర్ట్, గ్లాస్ పెయింట్ వంటి అనేక రకాల పెయింటింగ్ వేయడం లో 35 మంది మహిళా మణులకు నేర్పించామన్నారు. పక్షం రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన ఫెవిక్రిన్ స్పెషలిస్ట్ హరిణి చక్కగా శిక్షణను ఇచ్చారన్నారు. ఇందులో పాల్గొన్న మహిళలందరూ చాలా చక్కగా శిక్షణ పొంది తమ ప్రతిభను చాటుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ భారతి, సెక్రటరీ ప్రీతి, ముత్యాల అనూరాధ, సరస్వతి, మల్లెల లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# నందిని సిద్ధారెడ్డి 'అనిమేష'కు సాహిత్య అకాడమీ అవార్డు

**- డా. ముచ్చుకోట. సురేష్ బాబు**





**హైదరాబాద్-సూర్య వాస్తవం :**

తెలంగాణ సాంస్కృతిక స్వరానికి ప్రతినిధిగా నిలిచిన ప్రముఖ తెలుగు కవి నందిని సిద్ధా రెడ్డి తన కవితా సంకలనం లి'అనిమేష'లికు గాను ప్రతిష్టాత్మక సాహిత్య అకాడమీ అవార్డు 2025కు ఎంపికయ్యారు. ఈ సంవత్సరం భారతదేశంలోని వివిధ భాషల నుంచి ఎంపికైన 24 మంది రచయితల్లో ఆయన ఒకరు. తెలంగాణ భాషా మాండలికంలో రచనలు చేస్తూ గ్రామీణ జీవితం, సంస్కృతి, ప్రజల కష్టాలను సజీవంగా ప్రతిబింబించిన కవిగా సిద్ధా రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థి దశలో ప్రారంభమైన ఆయన సాహిత్య ప్రయాణం, ఆయన స్థాపించిన మంజీర రచయితల సంఘం వంటి వేదికల ద్వారా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది.మాజీ మెదక్ జిల్లా బందారం గ్రామంలో జన్మించిన సిద్ధా రెడ్డి ఉపాధ్యాయుడు, కవి, గేయరచయిత, సామాజిక కార్యకర్తగా ప్రసిద్ధి పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు సాహిత్యంలో ఉన్నత విద్యను అభ్యసించి, ప్రముఖ కవి సి. నారాయణ రెడ్డి మార్గదర్శకత్వంలో 1986లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. అనంతరం తెలుగు ఉపన్యాసకుడిగా, ప్రిన్సిపల్‌గా పనిచేసి 2012లో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి పదవీ విరమణ పొందారు.తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఆయన, కె. చంద్రశేఖర్ రావు వంటి నాయకులతో కలిసి పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఆయన సేవలను గుర్తిస్తూ మొదటి తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్‌గా నియమించారు.1997లో రచించిన "నాగేటి సల్లల్లా నా తెలంగాణ" కవిత తెలంగాణ ఉద్యమానికి ప్రతీకగా నిలిచి, తర్వాత 'పోరు తెలంగాణ' చిత్రంలో చోటు దక్కించుకుని నంది అవార్డు అందుకుంది. ఆయన సాహిత్య ప్రభావం 'జై బోలో తెలంగాణ' వంటి చిత్రాల వరకూ విస్తరించింది.అవార్డు గెలుచుకున్న 'అనిమేష' సంకలనం, కోవిడ్-19 మహమ్మారి సమయంలో మానవాళి ఎదుర్కొన్న కష్టాలను, ముఖ్యంగా లాక్‌డౌన్ సమయంలో వలస కార్మికుల బాధలను లోతుగా ప్రతిబింబిస్తుంది. లాక్‌డౌన్, క్వారంటైన్, వ్యాక్సినేషన్, పీపీఈ వంటి సమకాలీన పదాలను కవిత్వంలో మేళవిస్తూ ఆ కాలంలోని భావోద్వేగాలను ఆవిష్కరిస్తుంది. 'అనిమేష' అంటే "కన్ను మూయకుండా చూసే", "ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే" అనే అర్థాలు ఉండి, జాగరూకత, అవగాహన, ప్రకృతితో మానవ సంబంధాన్ని గుర్తు చేసే సందేశాన్ని ఇస్తుంది.'దివిటి' (1974)తో ప్రారంభమైన ఆయన సాహిత్య ప్రస్థానం అనేక కవితా సంకలనాలతో కొనసాగింది. పాఠ్య ప్రణాళికల రూపకల్పనతో పాటు తెలంగాణ భాషా, సంస్కృతి ప్రచారంలో ఆయన కీలక పాత్ర పోషించారు.సిద్ధా రెడ్డి ఎంపికపై రాజకీయ నాయకులు, సాహిత్య సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ, ఇది తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు.

ఆయన జీవితాంతం సాహిత్యానికి, సాంస్కృతిక అస్మితకు చేసిన సేవలకు ఇది గుర్తింపని అభిప్రాయపడ్డారు. పౌర స్పందన వేదిక నాయకులు ప్రొ గంగంపల్లి వెంకటశివారెడ్డి, టి స్పార్క్ టివి షేక్ బాబా, ప్రొ సురేష్ బాబు నందిని సిద్ధారెడ్డి ని అభినందించారు.

## డై బ్యాక్' టీ దోమ' సోకడం వల్ల వేప చెట్లపై తెగుళ్ల దాడి

**- తీవ్రరూపం దాల్చక ముందే సస్య రక్షణ చర్యలు చేపట్టాలి**



**వేముల- సూర్య వాస్తవం:**రాష్ట్ర వృక్షం వేప చెట్టుకు ఆపద వచ్చింది. అంతుచిక్కని వ్యాధితో వేపచెట్లు ఎండిపోతున్నాయి. కొమ్మలన్నీ పై నుంచి క్రమంగా కిందకు ఎండిపోతూ, పూత మాడిపోతోంది. దీనివల్ల వేప గింజల ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోతుందని రైతులు చెప్తున్నారు. భారతీయ సంస్కృతి, ఆయుర్వేదంలో సర్వరోగ నివారిణిగా వేప చెట్టుకు పేరుంది. అలాంటి వేపచెట్లన్నీ ఎండిపోతుండటంపై ప్రజల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే తెలంగాణలో వేలాది వేప చెట్లు చనిపోతున్నట్లు సమాచారం. 'డై బ్యాక్', 'టీ దోమ' సోకడం వల్ల ఈ విధంగా వేపచెట్లు దెబ్బతింటున్నాయని ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ పరిస్థితుల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచిస్తున్నారు. లేకపోతే వేప చెట్లు సమూలంగా అంతరించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. డై బ్యాక్ వ్యాధిని 1990 దశకంలో ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌సమీపంలో గుర్తించారు. అప్పటి నుంచి ఈ తెగులు దేశంలోని అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఇప్పుడు ఏపీలోనూ కనిపిస్తోంది. ఇది తీవ్రరూపం దాల్చక ముందే సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధి రెండు రకాలుగా ఉంటుంది. ఫోమోప్సిస్ అజాడిరక్టే అనే శిలీంద్రం(ఫంగస్) చెట్టు కణజాలంపై దాడి చేసి, చెట్టుకు పోషకాల సరఫరాను నిలిపివేస్తుంది. శిలీంద్రంతో పాటు టీ దోమ అనే కీటకం కొమ్మల్లో ఉండే రసాన్ని పీల్చడం వల్ల చెట్టు బలహీనమవుతుంది. దీంతోపాటు టీ దోమ చేసే గాయాల గుండా శిలీంద్రం చెట్టు లోపలికి ప్రవేశించడం వల్ల చెట్టు త్వరగా చనిపోతుంది. దీంతో వేప గింజల ఉత్పత్తి 100శాతం నిలిచిపోయి, వేప నూనె, వేప పిండి తయారీ రంగం దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధిని ఉద్యాన వర్సిటీ శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించి, నివారణ మార్గాలను సూచించినట్లు ఉద్యానశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు మీడియాకు వివరించారు.

**తీసుకోవాల్సిన చర్యలు ఇవీ :**

తెగులు సోకిన ఎండు కొమ్మలను 15 సెంటీమీటర్ల దిగువన ఆరోగ్యంగా ఉన్న చోట కత్తిరించాలి. కత్తిరించిన ఎండు కొమ్మలను వేప చెట్లకు దూరంగా తీసుకెళ్లి తగలబెట్టాలి. లేకపోతే.. అందులోని శిలీంద్ర బీజాలు గాలి ద్వారా ఇతర ఆరోగ్యకరమైన చెట్లకు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది. ఎండు కొమ్మలను కత్తిరించాక లీటరు నీటిలో ఒక గ్రాము కార్బెండిజిమ్(శిలీంద్రనాశిని), రెండు మిల్లీలీటర్ల ప్రొఫెనోఫ్ష?స(కీటక నాశిని)లను కలిపి, చెట్టు చిగుళ్లు, కొమ్మలు బాగా తడిసేలా పిచికారి చేయాలి. చెట్ల కింద రాలిన వేప ఎండుటాకులతో సాయంత్రం వేళ పొగ వేయడం ద్వారా టీ దోమలను అరికట్టవచ్చు. చెట్టు మొదలులో వేప పిండి, సేంద్రియ ఎరువులు వేయడం ద్వారా చెట్లకు రోగ నిరోధక శక్తిని పెంచవచ్చని ఉద్యాన శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

## పౌర హక్కులపై ప్రజల్లో చైతన్యం అవసరం

**- తహసీల్దార్ సిహెచ్ హరికృష్ణ**
**- చెంబేడు దళితవాడలో పౌర హక్కుల దినోత్సవం**
**- ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన**




**పెళ్లకూరు- సూర్య వాస్తవం:**తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల పరిధిలోని చంబేడు దళితవాడలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెళ్లకూరు మండల తహసీల్దార్ సిహెచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించి గ్రామస్తులకు పౌర హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సిహెచ్ హరికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులపై స్పష్టమైన అవగాహన ఉండాలని తెలిపారు. ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు తమ హక్కులను తెలుసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.అలాగే సమాజంలో ఇప్పటికీ కొనసాగుతున్న బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు వంటి సమస్యలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పిల్లల విద్య, ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పిల్లలను పాఠశాలకు పంపడం ప్రతి కుటుంబ బాధ్యతగా భావించాలని సూచించారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం వంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వీఆర్వో, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# సూర్య రెగ్యులర్ ట్రాక్ మార్చింది తనేనంట!

విలక్షణమైన పాత్రలకు, విలక్షణ కథలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన స్టార్ సూర్య. కోలీవుడ్ ప్రేక్షకులతో పాటు టాలీవుడ్ ఆడియన్స్‌ని సైతం తన సినిమాలతో ఆకట్టుకుంటూ రెండు భాషల్లోనూ ప్రత్యేక గుర్తింపుని, అశేష అభిమానుల్ని సొంతం చేసుకున్నారు. అయితే గత కొంత కాలంగా సూర్య తన మ్యాజిక్‌ని రిపీట్ చేయలేకపోతున్నారు. కొత్త కథలంటూ చేసిన సినిమాలేవీ బాక్సాఫీస్ వద్ద పేలకపోవడంతో వరుప ఫ్లాపుల్ని ఎదుర్కొంటూ రేసులో వెనక బడ్డారు. ఈ నేపథ్యంలోనే టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో కలిసి సినిమా చేస్తున్నారు.



వినూత్నమైన స్టోరీతో -విశ్వనాథ్ అండ్ సన్స్- పేరుతో రూపొందుతున్న ఈ మూవీని తెలుగు ప్రొడ్యూసర్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ మరో నిర్మాత సాయి సౌజన్యతో కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నారు. తనకంటే 20 ఏళ్ల వయసు చిన్నదైన అమ్మాయి ప్రేమిస్తున్నానంటూ వెంటపడితే హీరో ఎలాంటి నిర్ణయం తీసుకున్నాడు? ..ఆ తరువాత ఎదురైన సవాళ్లేంటీ? అనే వినూత్నకథాంశంతో దీన్ని రూపొందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది.

అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్నఈ మూవీలో హీరో సూర్య తన ఏజ్‌కి తగ్గ క్యారెక్టర్‌లో నటించారు. జూలైలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. అయితే హీరో సూర్య గత కొన్నేళ్లుగా తెలుగులో మూవీ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. -గజిని- టైమ్ నుంచే తెలుగు ప్రొడ్యూసర్స్ ప్రయత్నాలు చేస్తున్నా అది ఇప్పటికి కుదిరింది. అయితే ప్రముఖ నిర్మాణ సంస్థలు సూర్యతో సినిమా చేయాలని ప్రయత్నించి విఫలమయ్యారు. ఫైనల్‌గా సూర్య ఈ మూవీ చేయడానికి కారణం మ్యూజిక్ డైరెక్టర్ జీవి ప్రకాష్ అంట.

ఈ విషయాన్ని స్వయంగా జీవి ప్రకాష్ ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించి షాక్ ఇచ్చాడు. వెంకీ అట్లూరితో సినిమా చేయమని హీరో సూర్యకు సలహా ఇచ్చింది జీవి ప్రకాష్ అంట. ఈ విషయాన్ని రీసెంట్‌గా బయటపెట్టి షాక్ ఇచ్చాడు. -లక్కీ భాస్కర్- చూసిన తరువాత సూర్యకు ఫోన్ చేసి వెంకీ అట్లూరితో సినిమా చేయమని చెప్పాడట. అంతే కాకుండా రీసెంట్‌గా విడుదల చేసిన టీజర్‌లో చూపించింది చాలా తక్కువేనని అసలు సర్ప్రైజ్‌లు చాలా వరకు దాచామని చెప్పుకొచ్చాడు.

ఔట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని, 100 శాతం సూపర్ అన్నాడు. అంతే కాకుండా సినిమాలో మ్యూజిక్‌కు చాలా స్కోప్ ఉందని, మ్యూజిక్ వన్ ఆఫ్ ద హైలైట్‌గా నిలుస్తుందని వివరించాడు. నేను స్కూల్ డేస్‌లో ఉన్నప్పుడు సూర్యగారి గజిని మూవీని ఎంతగానో ఆస్వాదించాను.

అప్పట్లో మేం సూర్యగారిని అలాగే చూసే వాళ్లం. ఇప్పటికీ ఆయనలో ఆకర్షణ అలాగే చెక్కు చెదరలేదు. మహిళా ప్రేక్షకులు ఈ సినిమాని ఎంతగానో ఇష్టపడతారు.. అంటూ సినిమా విజయంపై తనకున్న కాన్ఫిడెన్స్‌ని బయటపెట్టే ప్రయత్నం చేశాడు.

# 'రాకాస' ఆకట్టుకుంటుంది : నిహారిక

'సరికొత్త పంథాలో..మంచికథలతో ముందుకెళ్తున్నాం. మా సినిమా 'రాకాస' అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకంతో ఉన్నాం. ఎవరో పొగిడారనో..ఇంకొకరు ఇంకేదో అన్నారనో..అనేది మనసులో ఉండదు. మా కంటూ ఒక లక్ష్యం ఉంది. ప్రణాళికలు ఉన్నాయి. వాటిని నిజం చేసుకోవటానికి ముందుకెళు న్నాం. ఆచరణలో ఇబ్బందులు, కష్టాలు ఉండొచ్చు. అయినా ముందుకెళ్లాలనే లక్ష్యంతోనే అడుగులు వేస్తున్నాం. ఇలాంటి సినిమాలెందుకు తీస్తున్నారని కొంతమంది ప్రశ్నించారు. చాలామంది సలహాలు ఇచ్చారు. ఏ దైనా 'రాకాస' సినిమా వీఎఫ్ఎక్స్ విషయంలో పెద్ద సినిమాల మాదిరిగానే కష్టపడాల్సి వస్తుంది. చిన్న బడ్జెట్ సినిమాకు అంత ఎఫెక్ట్ అవసరమా?. ఇబ్బంది పడతారు..చూసుకోండి అని కూడా కొందరు చెప్పారు. ఏమి చేసినా మాటలు అనే వాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటా. ఓ మంచి సినిమా తీశాం. జనాల్లోకి తీసుకెళ్లడానికి బాగా ప్రమోట్ చేస్తున్నాం. ఇంటింటికీ వెళ్లి సినిమా చూపించడానికి కూడా రెడీగా ఉన్నాం. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌లో భాగమైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు, కారు ఉండాలని ఆశిస్తున్నాం. కమిటీ కుర్రోళ్లు మూవీతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశా' అని నిర్మాత నిహారిక కొణిదెల అన్నారు. కమిటీ కుర్రోళ్లు మూవీ తర్వాత నిర్మాతగా మారిన ఆమె ప్రస్తుతం తన సొంతం బ్యానర్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌పై రాకాస అనే మూవీని నిర్మించారు. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. మానస శర్మ దర్శకత్వం వహించారు. ఈనెల మూడోతేదీన ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ప్రచార కార్యక్రమంలో భాగంగా నిహారిక పై విధంగా మాట్లాడారు.





# పంజాబ్ కష్టంగా..

- కూపర్ పోరాటం భేష్
- గుజరాత్‌పై పంజాబ్ కింగ్స్ గెలుపు
- బౌలింగ్‌లో రాణించిన ప్రసిధ్ కృష్ణ

**న్యూ ఛండీగడ్:** ఐపిఎల్ సీజన్-19లో పంజాబ్ కింగ్స్ బోణీ కొట్టింది. మహరాజ యదవింద్రసింగ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ జట్టు మూడు వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తుచేసింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 162 పరుగులు చేయగా.. అనంతరం పంజాబ్ కింగ్స్ 19.1ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 165పరుగులు చేసి విజయం సాధించింది. ఛేదనలో భాగంగా పంజాబ్ కింగ్ బ్యాటర్ కూపర్ కనోలీ(72నాటౌట్) చివరి వరకు క్రీజ్‌లో ఆ జట్టుకు విజయాన్నందించాడు. ప్రభ్ సిమ్రన్(37), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(17) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. గుజరాత్ బౌలర్లు ప్రసిధ్ కృష్ణకు మూడు, రబాడా, అశోక్ శర్మ, రషీద్ ఖాన్, సుందర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అంతకుముందు పంజాబ్ కింగ్స్ బౌలర్లు వ్యాషక్, చాహల్ దెబ్బకు గుజరాత్ టైటాన్స్ స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. 2025 సీజన్ రన్నరప్ పంజాబ్ బౌలర్లు ప్రారంభం నుంచే గుజరాత్ బ్యాటర్లను కట్టడి చేశారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39), జోస్ బట్లర్ (38) మాత్రమే రాణించడంతో గుజరాత్ ఆమాత్రమైనా స్కోర్ చేయగల్గింది. బట్లర్ ఔటయ్యాక గుజరాత్ బ్యాటర్లు తేలిపోయారు. ఓపెనర్లు సాయి సుదర్శన్(13), శుభ్‌మన్ గిల్(39)లు రాణించినా.. సొంత మైదానంలో పంజాబ్ కింగ్స్ బౌలర్ల ధాటికి గుజరాత్ మిడిలార్డర్ తేలిపోయింది. సాయి సుదర్శన్‌ను ఔట్ చేసిన యాన్సెన్ తొలి బ్రేక్ ఇవ్వగా.. జోస్ బట్లర్(38)తో కలిసి గిల్ ఆదుకునే ప్రయత్నం చేశాడు. కానీ, చాహల్ ఓవర్లో గిల్ ఔటవ్వడంతో వీరి భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం గ్లెన్ ఫిలిప్స్(25) మెరుపు బ్యాటింగ్‌తో అలరించి స్కోర్‌బోర్డును ఉరికించాడు. అయితే.. విజరుకుమార్ ఓవర్లో అతడు అర్ష్‌దీప్ చేతికి చిక్కగా.. చాహల్ బౌలింగ్‌లో సిక్సర్‌కు యత్నించిన బట్లర్ బౌండరీ లైన్ వద్ద బార్ట్‌లెట్ క్యాచ్ అందుకోవడంతో వెనుదిరిగాడు. ఆ తర్వాత పంజాబ్ బౌలర్లు మరింత కట్టుదిట్టంగా బంతులు విసిరి వాషింగ్టన్ సుందర్(18), షారుక్ ఖాన్(4), రాహుల్ తెవాటియా (11నాటౌట్)కు బ్యాటింగ్‌కు అడ్డుగా నిలిచారు.. దీంతో గుజరాత్ 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది.



స్కోర్‌బోర్డు...

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాయి సుదర్శన్ (సి)శ్రేయస్ (బి)యాన్సెన్ 13, గిల్ (సి)కనోలే (బి)చాహల్ 39, బట్లర్ (సి)బార్ట్‌లెట్ (బి)చాహల్ 38, ఫిలిప్స్ (సి)యాన్సెన్ (బి)వ్యాషక్ 25, సుందర్ (సి)అర్ష్‌దీప్ (బి)వ్యాషక్ 18, షారుక్ ఖాన్ (సి)అర్ష్‌దీప్ (బి)వ్యాషక్ 4, తెవాటియా (నాటౌట్) 11, రషీద్ ఖాన్ (నాటౌట్) 0, అదనం 14. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 162పరుగులు.

వికెట్ల పతనం: 1/37, 2/83, 3/119, 4/129, 5/144, 6/150.

బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-42-0, బార్ట్‌లెట్ 4-0-36-0, యాన్సెన్ 4-0-20-1, వ్యాషక్ 4-0-34-3, చాహల్ 4-0-28-2.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రియాన్ష్ ఆర్యా (సి)అశోక్ శర్మ (బి)రబడా 7, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (సి)ప్రసిద్ కృష్ణ (బి)రషీద్ ఖాన్ 37, కనోలే (నాటౌట్) 72, శ్రేయస్ అయ్యర్ (సి)సుందర్ (బి)ప్రసిధ్ 18, వధేరా (సి)గిల్ (బి)సుందర్ 3, శశాంక్ సింగ్ (సి)బట్లర్ (బి)ప్రసిధ్ కృష్ణ 4, స్టొయినీస్ (సి)రషీద్ ఖాన్ (బి)ప్రసిధ్ కృష్ణ 0, యాన్సెన్ (సి)గిల్ (బి)అశోక్ శర్మ 9, బార్ట్‌లెట్(నాటౌట్) 11, అదనం 4. (19.1ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 165పరుగులు.


వికెట్ల పతనం: 1/7, 2/83, 3/110, 4/113, 5/118, 6/118, 7/144.

బౌలింగ్: సిరాజ్ 2-0-15-0, రబడా 3-0-34-1, అశోక్ శర్మ 3-0-31-1, రషీద్ ఖాన్ 4-0-29-1, సుందర్ 3.1-0-27-1, ప్రసిధ్ కృష్ణ 4-0-29-3.

# మనిక నాకౌట్ ఆశలు సజీవం

## ప్రపంచకప్ టేబుల్ టెన్నిస్

**మకావు(చైనా):** ఐటిటిఎఫ్ టేబుల్ టెన్నిస్ ప్రపంచకప్‌లో మనిక బత్రా నాకౌట్ ఆశలను సజీవంగా నిలుపుకుంది. మూడుసార్లు ఒలింపియన్ మణిక మంగళవారం జరిగిన గ్రూప్ లీగ్ చివరి మ్యాచ్‌లో అమెరికాకు చెందిన లిల్లీ జాంగ్‌ను ఓడించి నాకౌట్ ఆశలను సజీవంగా నిలుపుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో మనిక బత్రా 3-2 (11-7, 11-2, 14-16, 5-11, 11-6) తేడాతో అమెరికాకు చెందిన లిల్లీ జాంగ్‌ను ఓడించింది. గ్రూప్-4లో భాగంగా జరిగిన టోర్నమెంట్ తన తొలి మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి జపాన్‌కు చెందిన మివా హరిమోటో చేతిలో 0-3 తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ సుమారు 43 నిమిషాలసేపు నువ్వా-నేనా అన్నట్లు సాగింది. ఇక గ్రూప్-2లో ప్రపంచ 43వ ర్యాంకర్ శ్రీజ ఆకుల తొలి మ్యాచ్‌లో 1-3(11-8, 9-11, 13-15, 8-11) తేడాతో పోర్చుగల్‌కు చెందిన ఫూ-యూ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. బుధవారం జరిగే గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో శ్రీజ ఆకుల ప్రపంచ 2వ ర్యాంకర్, చైనా క్రీడాకారిణి వాంగ్-మాన్యూతో తలపడనుంది. ఇక పురుషుల విభాగంలో మానవ్ థక్కర్ 0-3తో కొరియాకు చెందిన పార్క్ గ్యాంగ్‌హ్యోన్ చేతిలో ఓడాడు. రెండో గ్రూప్ లీగ్ మ్యాచ్‌లో మానవ్.. పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత, స్వీడన్‌కు చెందిన ట్రూల్స్ మోరెగార్డ్‌తో తలపడనున్నాడు. పురుషుల, మహిళల సింగిల్స్‌లో ప్రతి గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచిన వారు రౌండ్-16కు అర్హత సాధిస్తారు.



# స్పష్టమైన ప్రణాళిక..
# సమిష్టి కృషితో జలధార ప్రాజెక్టు విజయవంతం
## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## అన్నమయ్య లాంటి కరువు ప్రాంతంలో జలధార జల సంరక్షణ చర్యలు ప్రశంసనీయం కడ స్పెషల్ కమిషనర్ పి. ప్రశాంతి



**అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం**

కరువు ప్రభావిత ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలో స్పష్టమైన ప్రణాళిక, శాఖల సమన్వయం, ప్రజల భాగస్వామ్యంతో జలధార ప్రాజెక్టు విజయవంతంగా అమలవుతోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) స్పెషల్ కమిషనర్ పి. ప్రశాంతి ఆధ్వర్యంలో జిల్లాలో జలధార ప్రాజెక్టు అమలును అధ్యయనం చేయడానికి వచ్చిన కడ అధికారులు, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ల బృందం కలె క్టర్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, కాలువల శుద్ధి, నీటి మళ్లింపు వంటి చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు. ఈ చర్యల వల్ల వ్యవసాయానికి నీటి లభ్యత పెరగడంతో పాటు భూగర్భ జలాల స్థాయి మెరుగుపడిందని, జలధార కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. అన్ని శాఖల సమన్వ యంతో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను అమలు చేసి మంచి ఫలితాలు సాధించామని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా లేబర్ బడ్జెట్‌ను నీటి సంరక్షణ పనులకు వినియో గించడం వల్ల భూగర్భ జలాలు పెరిగి పచ్చదనం, పశుగ్రాసం లభించిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. జలధార ప్రాజెక్టు విజయాన్ని జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి గారికి వివరించగా, ముఖ్యమంత్రి మరియు సీఎస్ గారి ప్రశంసలు అందుకోవడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ పేర్కొన్నారు. కడ స్పెషల్ కమిషనర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, అన్నమయ్య జిల్లాలో జలధార ప్రాజెక్టు అమలు తీరుపై ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. విజయనగరం, బాపట్ల జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు మరియు కడ అధికారులతో కలిసి రైల్వేకోడూరు, చిట్వేలు, పుల్లంపేట, రాజంపేట, మదనపల్లి ప్రాంతాల్లో పర్యటించి అధ్యయనం చేసిన విషయాలను ప్రభుత్వానికి నివేదికగా సమర్పిస్తామని తెలిపారు. ఈ నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు డ్వామా పీడీ వెంకటరత్నం ఆధ్వర్యంలో జలధార ప్రాజెక్టు కింద చేపట్టిన నీటి సంరక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్, కడ స్పెషల్ కమిషనర్ మరియు వారి బృందం పరిశీలించారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ విఠల్ ప్రసాద్, డ్వామా పీడీ వెంకటరత్నం, పశుసంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్ పిళ్ళైతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంబగిరి స్వామిని దర్శించుకున్న కోట్ల

**ప్యాపిలి -సూర్య వాస్తవం**



స్థానిక మండల పరిధిలో రాచర్ల గ్రామ సమీప ఎర్రమల కొండల మధ్య వెలసిన పురాతన క్షేత్రం శ్రీ కంబగిరి స్వామి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తి, ఆధ్యాత్మిక శోభతో కూడి న వేడుకలు మగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డోన్ నియోజక వర్గ శాసనసభ్యులు గౌరవనీయు లు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి , యువ నాయకులుకోట్ల రాఘవేంద్ర రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆలయాని కి చేరుకోగానే అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయ వాతావరణం పండగ శోభతో కళకళలాడుతూ, భక్తుల రాకతో కొండల ప్రాంతం సందడిగా మారింది. అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి శఠారి, తీర్థప్రసాదాలు అందజే యగా, అనంతరం అభిషేకం, అర్చన, మహానైవేద్యం వంటి ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే భక్తి శ్రద్ధలతో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజక వర్గ ప్రజల ఆరోగ్యం, శాంతి, సుభిక్షం, వ్యవసాయాభి వృద్ధి, యువతకు మరిన్ని అవకాశాలు కలగాలని కంబగిరి స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. ప్రాంత ప్రజల భక్తి, విశ్వాసానికి కంబగిరి స్వామి ఆలయం ఆధ్యాత్మిక ఆధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులతో ఆయన చర్చించారు. భక్తులకు అవసరమైన రోడ్డు మెరుగుదల, పార్కింగ్ సదుపాయం, త్రాగునీరు, విద్యుత్, విశ్రాంతి మండపాలు వంటి సౌకర్యాలను మరింత విస్తరించేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాల సమ యంలో భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా సౌక ర్యాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అధికారులకు సూచించినట్లు తెలిపారు. డోన్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే గారి చూపుతున్న శ్రద్ధ, ఆధ్యాత్మిక క్షేత్రాల పట్ల గౌరవం ప్రజల్లో విశేష ఆదరణను సంపా దించుకుంటున్నాయి. బ్రహ్మోత్సవాల వైభవం నడుమ కంబగిరి స్వామిని దర్శించి ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించిన ఎమ్మెల్యే గారి ఈ పర్యటన స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## క్రీడలతోనే శారీరక, మానసిక దృఢత్వం
### - పట్టణ సీఐ శ్రీరామ్ - క్రమశిక్షణతో ఇష్టపడి చేసిన పని దిగ్విజయం - డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి



**పులివెందుల -సూర్య వాస్తవం :** క్రీడలతోనే శారీరక, మానసిక దృఢత్వం కలిగి తద్వారా చదువు లో చురుకుగా ఉంటారని పట్టణ సీఐ శ్రీరామ్ పేర్కొన్నారు. కెనడా దేశానికి చెందిన ఓటీఎఫ్/ఎఫ్ఈఓ సంస్థ వారి సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు అధ్యక్షతన పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన క్రీడా సామాగ్రి ని మంగళవారం సీఐ శ్రీరామ్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్రనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ యువ నేత వైయస్ అభినవ్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు, సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి చదువు తో పాటు క్రీడలు ఎంతో అవసరం అని, శారీరకంగా,మానసికంగాను ధ్రుడంగా ఉన్నప్పుడే ఏకాగ్రత సాధించి చదువులో రాణించడంతో పాటు తమ ఆశయ సాధన కూడా సులువుగా సాధించగలుగుతారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ విద్యార్థి దశ నుండే అలవరచుకోవాలని, క్రమశిక్షణ లేకుండా ఎంతటి ఉన్నత దశలో ఉన్నా అంతా వృధా నే కావున ప్రతిఒక్కరు క్రమశిక్షణ కలిగి, ఉన్నత చదువులతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని, తద్వారా తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తెస్తారన్నారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ప్రధాన కార్యదర్శి మస్తాన్ బాషా,సభ్యులు చాంద్ బాషా, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం

**సింహాద్రిపురం- సూర్య వాస్తవం :** సింహాద్రిపురం మండల పరిధిలోని బిదినంచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ఠా మహో త్సవాలు మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ పుణ్యకార్యక్రమాల్లో భాగంగా తొలిరోజు సింహాద్రిపురం జెడ్పీటిసి బి.ఎన్.బ్రహ్మానంద రెడ్డి, బి.ఎన్.ఝాన్సీ రాణి దంపతులు ఆధ్వర్యంలో, శాస్త్రోక్తంగా హోమ పూజ వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కింది పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గంగపూజ,గోపూజ,గణపతి పూజ పుణ్యా హవాచనం, పంచగవ్య ప్రాశనమట్టికా ఆహ్వానం, రక్షాబంధనం, అంకురార్పణం దిక్పాలారాధనం,ప్రధాన కలశ స్థాపనవాస్తు శాంతి,అగ్ని ప్రతిష్ఠాపనం?మూలమంత్ర హోమం, సుదర్శన హోమంబలిప్రదానం,ధాన్యాధివాసం, మహాశాంతి, శయనాధివాసం కార్యక్రమం చివరలో స్వామివారికి నీరాజనం, మంగళహారతులు సమర్పించి తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిదినంచెర్ల గ్రామ ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామస్మరణతో మారుమోగిపోయాయి.

### ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన
## మార్కెట్‌యార్డ్ చైర్మన్ అమర్నాథ్



**లింగాల సూర్య వాస్తవం**

లింగాల మండలము రామానుతులపల్లి గ్రామము లో పులివెందుల మార్కెట్ యార్డ్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడమైనది. ఈ శిబిరానికి పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ జి అమర్నాథ్ సెక్రటరీ వి నశ్రీధర్రెడ్డి మరియు సిబ్బంది నాయుడు పులివెందుల పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్. ఆర్ అమర్నాథ్ రెడ్డి లింగాల మండల పశు వైద్య సహాయ శాస్త్ర చికిత్సకులు ఎన్ ఎద్ మంగేష్ మురరిచింతల పశు వైద్య సహాయ శాస్త్ర చికిత్సకులు .డాక్టర్ ఎమ్ సుబ్బారాయుడు వేముల మండల పశు వైద్య సహాయ శాస్త్ర చికిత్సకులు ఎమ్ మురళీకృష్ణ మరియు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో 45 చంటి దూడలకు నట్టల నివారణ మందు తాపడం జరిగింది. 20 పశువులకు గర్భ పరీక్షలు నిర్వహించడమైనది. 12 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించడం జరిగినది. 24 పశు వులకు సాధారణ చికిత్సలు నిర్వహించడమైనది. 554 గొర్రెలకు 143 మేకలకు నట్టల నివారణ మందు త్రాపడం, లవణ మిశ్రమ ఇటుకలు పంపిణీ చేయడమైనది, పిడుదుల మందులు పంపిణి చేయడమైనది. 82 కోడ్లకు ఆంటిబయోటిక్ పౌడర్ పంపిణీ చెయ్యడమైనది.

## దళితులపై దాడులు అరికట్టాలి
### ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

**విజయవాడ - సూర్య వాస్తవం :**



దళితులపై దాడులు అరికట్టాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు విజయవాడలో మంగళవారం నాడు ఎస్సీ. కమిషనర్. జవహార్. ఎస్సీ కమిషన్ సభ్యులు ఏం .దాసు. ఏపీ.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి .యు .చిన్న పెద్దన్న. మాదిగ లను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో దళితుల సమస్యలపై ప్రత్యేకంగాదళితులు భూములపై దళితుల వర్గానికి జరుగుతున్న అన్యాయంపై చర్చించి. దళితులపై దాడులు, స్మశానం వాటిక సమస్యలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దళితులకు ఇబ్బంది పడుతున్న తిరును కమిషన్ సభ్యులతో చర్చించారు. ఎమ్మార్పీఎస్. చిన్న పెద్దన్న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ కు కమిషనర్ ప్రత్యేకంగా ప్రతి జిల్లాలో ప్రత్యేక సమావేశాలు. ఏర్పాటుచేసి న్యాయం చేసే విధంగా ప్రణాళిక రూపొందించి దళితులకు న్యాయం చేసే విధంగా చూడాలని. కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు. రేకులకుంట రాజు. తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి సహాయకురాల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం**



బ్రహ్మంగారిమఠం ఐసిడిసి సెక్టర్ పరిధిలోని మండల పరిధిలో నరసన్న పల్లె హెచ్ డబ్ల్యు అంగన్వాడి సహాయకురాలు ఆయా పోస్ట్ 1- ఓసి ఈ పోస్టుకు ఎవరైనా అప్లై చేసుకోవచ్చు. గోడ్లవీడు అంగన్వాడి సహాయకురాలు పోస్టు 1- ఎస్సీ మాదిగ. పూండ్ల చెన్ను పల్లి అంగన్వాడి సహాయకురాలు పోస్టు 1- ఎస్టి. పైన తెలిపిన ఖాళీలు భర్తీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము భర్తీ చేయబడునని తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేయదలచిన వారు పదవ తరగతి తప్పనిసరిగా పాసై ఉండవలెను. దరఖాస్తు చేయు తేదీ నాటికి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరం లోపు ఉండవలెను. 29-03-2026 వ తేదీ నుండి 13-04-2026 వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు చాపాడులోని ఐసిడిఎస్ కార్యాలయం నందు స్వీకరించబడునని చాపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ముంతాజ్ బేగం తెలియజేశారు.

## పాలిసెట్ పరీక్షకు ఉచిత శిక్షణ తరగతులు



**కదిరి - సూర్య వాస్తవం :** కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జరగబోవు పాలిసెట్ పరీక్షకు ప్రభుత్వ పాలిటెక్నిక్ 2026 కు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి భాస్కర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమో కోర్సు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ నెల 25వ తారీకు నా నిర్వహిస్తున్నారు. 10వ తరగతి/ తస్సమాన పరీక్షలు రాస్తున్న విద్యార్థులు రాసిన విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు. దీనికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కదిరి కళాశాలలో ఏప్రిల్ 4వ తారీఖు నుండి ఏప్రిల్ 23వ తారీకు వరకు ఉచిత శిక్షణా తరగతులు మరియు స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు ఈ ప్రకటనలో తెలిపారు. ఓసి, బిసి విద్యార్థులకు 400 రూపాయలు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 100 రూపాయల చెల్లించి ఏప్రిల్ నాలుగో తారీఖు లోపల ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు కళాశాల ప్రిన్సిపల్ పి.భాస్కర్ ను సంప్రదించాలి. ఇతర వివరాల కోసం ఎస్ సహారభాను 9398252703 హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ మరియు జి రవి 8328311004 ఈ నెంబర్లకు సంప్రదించండి. కదిరి పాలిటెక్నిక్ కళాశాలలో ఆటోమొబైల్ ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లు కలవు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# డబ్బు కోసం పసికందును అమ్మిన కసాయి తండ్రి

## - చెన్నూరు ప్రభుత్వాస్పత్రిలో వైద్యులే మధ్యవర్తులుగా డీల్

## - బిడ్డ కోసం తల్లిడిల్లుతున్న తల్లి

**చెన్నూరు - సూర్య వాస్తవం**

పేదరికం, వ్యసనాలు రక్తసంబంధాలను తెంచి వేస్తున్నాయి. డబ్బు కోసం కన్న బిడ్డ అనే మమకారాన్ని కూడా కాదనుకుని కసాయిగా మారి ఓ కన్న తండ్రి 5 వారాల పసికందును రూ.50వేలకు అమ్మేశాడు. ఈ సంఘటనలో వైద్యులే మధ్యవర్తులుగా మారి డీల్ కుదిర్చినట్టు తెలుస్తోంది. కన్న బిడ్డ దూరం కావడంతో ఆ తల్లి తల్లడిల్లిపోతోంది. బాలింత సమస్యలతో బాధపడుతూ ఆ తల్లి మైదుకూరులోని అత్తమామల వద్దకు రావడంతో పసికందు విక్రయం సంఘటన మంగళవారం వెలుగు చూసింది. బాధితల్లి లక్ష్మీనారాయణమ్మ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చాపాడు మండలం సిద్ధారెడ్డి పల్లె ఎస్సీ కాలనీకి చెందిన లక్ష్మీనారాయణమ్మకు మైదుకూరుకు చెందిన దండు బాలకుమార్‌తో పదేళ్ల కిందట వివాహం జరిగింది. బేల్దారి పనిచేసే బాలకుమార్ పెళ్లి అయిన ఏడాది బాగానే ఉన్నాడు. తర్వాత మద్యానికి బానిస అయ్యాడు. మద్యం తాగి వచ్చినప్పుడల్లా ఇంట్లో గొడవ చేసేవాడు. నాలుగేళ్ల కిందట డబ్బు కోసం ఉన్న ఇల్లును కూడా అమ్మేశాడు. సిద్ధారెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో తన తల్లిదండ్రులకు చెందిన ఇల్లు ఉండటంతో లక్ష్మీనారాయణమ్మ భర్త పిల్లలతో అక్కడికి చేరింది. బాలకుమార్ తల్లిదండ్రులు జోజమ్మ, ఆరోగ్యం కూలి పనులు చేసుకుంటూ మైదుకూరులోనే ఉండిపోయారు. సిద్ధారెడ్డిపల్లెకు వెళ్లే సమయానికి లక్ష్మీనారాయణమ్మకు ఇద్దరు మగ పిల్లలు యశ్వంత్, సతీష్ ఉన్నారు. ఇటీవల అమె మూడోసారి గర్భం దాల్చింది. మైదుకూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత నెల 24న అమె మళ్లీ మగ బిడ్డకు జన్మనిచ్చింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంటానని అక్కడి వైద్యులకు చెప్పగా మైదుకూరు ఆస్పత్రిలో కు.ని. ఆపరేషన్లు చేయడం లేదని.. చెన్నూరు లేదా కడపకు వెళ్లాలని వారు చెప్పారు. రెండు వారాల కిందట లక్ష్మీనారాయణమ్మ చెన్నూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునే వారికి ప్రభుత్వం ప్రోత్సాహకం కింద ఇచ్చే నగదు గురించి మాట్లాడుదామంటూ సోమవారం బాలకుమార్ భార్య, తల్లి జోజమ్మను తీసుకొని చెన్నూరు ఆస్పత్రికి వెళ్లాడు. అత్తా కోడళ్లు పసికందుతో ఆస్పత్రిలో కూర్చుని ఉండగా ఆస్పత్రి సిబ్బందిలో ఓ వ్యక్తి రూ.50వేలు తీసుకుని వచ్చి జోజమ్మ చేతిలో పెట్టి లక్ష్మీనారాయణమ్మ ఒడిలో ఉన్న పసికందును తీసుకొని వెళ్లాడు. తర్వాత బాలకుమార్ భార్య తల్లి వద్దకు వచ్చి బిడ్డ గురించి ఏడ్చినా, ఎవరికైనా చెప్పినా ఇద్దరినీ చంపేస్తానని బెదిరించాడు. ఆ వెంటనే తల్లి చేతిలో ఉన్న రూ.50వేలు నగదును తీసుకుని మీరు ఇంటికి వెళ్లండి నేను రాత్రికి వస్తాను అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. జోజమ్మ కోడలిని తీసుకుని మైదుకూరుకు వచ్చి అక్కడ ఆటోలో ఆమెను సిద్ధారెడ్డిపల్లెకు పంపి, తాను ఇంటికి వెళ్లిపోయింది. రెండు రోజులుగా బిడ్డకు పాలు ఇవ్వకపోవడం, బిడ్డ గుర్తుకు రావడంతో లక్ష్మీనారాయణమ్మ ఏడ్చుకుంటూ మైదుకూరులోని ప్రొద్దుటూరు రోడ్డులో అద్దె ఇంట్లో ఉంటున్న అత్తమామల వద్దకు వచ్చింది. అత్తమామలు లక్ష్మీనారాయణమ్మ రోదిస్తూ బిడ్డ గురించి మాట్లాడుకుంటుండగా పసికందు విక్రయం గురించి అందరికి తెలిసింది. ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందడంతో మైదుకూరు పట్టణం సూపర్‌వైజర్ ప్రశాంతి జోజమ్మ ఇంటి వద్దకు చేరుకుని బాధిత పసికందు తల్లి లక్ష్మీనారాయణమ్మను విచారించి వివరాలను తెలుసుకున్నారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్ట సూపర్‌వైజర్ తెలిపారు.

**చెన్నూరు ఆస్పత్రి వైద్యులే మధ్యవర్తులా...**

మూడోసారి మగ బిడ్డకు జన్మనిచ్చిన లక్ష్మీనారాయణమ్మ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం చెన్నూరు ఆస్పత్రికి వెళ్లిన సమయంలోనే ఆమె భర్త బాలకుమార్ పసికందును విక్రయించాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఆ విషయం ఆస్పత్రి వద్ద పాలను విక్రయిస్తున్న ఓ మహిళకు చెప్పడంతో ఆమె అక్కడి వైద్యురాలికి సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. చెన్నూరులో విధులు నిర్వహిస్తున్న ప్రొద్దుటూరుకు చెందిన స్టాఫ్ నర్స్ మరో స్టాఫ్ నర్స్ తో మాట్లాడి డీల్ కుదిర్చినట్టు సమాచారం. వారంతా కలిసి ప్రొద్దుటూరుకు చెందిన కొందరికి శిశువును అప్పగించినట్టు తెలుస్తోంది. పిల్లలు లేని జంటకు విక్రయించారా లేక పిల్లల్ని విక్రయించే రాకెట్ నడుపుతున్న వారికి విక్రయించారా అనే విషయాన్ని అధికారులు, పోలీసులే తేల్చాల్సి ఉంది. ఈ విషయమై, చెన్నూరు వైద్యాధికారి శివశంకర్ ను , గైనకాలజిస్ట్ డాక్టర్ హర్షా రెడ్డిని వివరణ కోరగా:- బాధితురాలు లక్ష్మీనారాయణమ్మ కుటుంబ నియంత్రణ కోసం ఈనెల 17వ తేదీన హాస్పిటల్ కి రావడం జరిగిందని ఆమెకు కు.ని. ఆపరేషన్ చేశామని తరువాత ఆమెను ఈనెల 24వ తేదీన ఆసుపత్రికి రావాల్సిందిగా చెప్పామని అయితే ఆమె 28వ తేదీన ఆసుపత్రికి రావడం జరిగిందని అయితే శిశు విక్రయం గురించి తమకేమీ తెలియదని దీనిపై పై అధికారులు విచారణకు వచ్చిన జరిగిన విషయాన్ని వారికి తెలియజేయడం జరుగుతుందని వారు వివరణ ఇవ్వడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ మాట్లాడుతూ, ఈ విషయం మా దృష్టికి మంగళవారం సాయంత్రం వచ్చిందని దీనిపై పూర్తి వివరాలు బుధవారం సామాజిక ఆరోగ్య కేంద్రం కు వెళ్లి విచారిస్తామని తెలియజేశారు.

# మాజీ చైర్మన్ జయచంద్రారెడ్డిని పరామర్శించిన తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రా రెడ్డిని మాజీ రాజ్యసభ సభ్యుడు ఏపీసీసీ మీడియా చైర్మన్ డా.ఎన్.తులసి రెడ్డి పరామర్శించారు. ఆయన గత కొంత కాలంగా కాలు నొప్పితో భాధపడుతూ కడప లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది వేంపల్లె లోని తన స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తులసి రెడ్డి మంగళవారం సింగారెడ్డి జయచంద్రా రెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. డాక్టర్ల సలహాలు, సూచనలు పాటిస్తూ తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తొందరగా కోలుకొని పార్టీ కి తమ విలువైన సేవలు అందించాలని తులసి రెడ్డి కోరారు. జయచంద్రారెడ్డి ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏసీబీ వలలో గుడిబండ తహసీల్దార్ శ్రీధర్

**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం:**



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండల తహసీల్దార్ శ్రీధర్ డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికారు. ఒక కేసులో రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారుల బృందం వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. ఈయన గతంలో ఓ.డీ.చెరువు, నల్లచెరువు, తలుపుల, పెనుకొండ మండలాల్లో తహసిల్దార్ గా పని చేశారు.రిటైర్డ్ మెంట్ కు దగ్గరలో ఉన్న ఆయన సర్వీసు కాలమంతా అవినీతిమయమేననే ఆరోపణలు ఉన్నాయి. పెనుకొండలో పనిచేసే సమయంలో మంత్రి సవితమ్మ ఆయన పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో జిల్లా కలెక్టర్ తహసిల్దార్ శ్రీధర్ ను గుడిబండకు బదిలీ చేశారు. తహసిల్దార్ శ్రీధర్ పనిచేసిన అన్ని మండల కేంద్రాల్లో కూడా అవినీతి అక్రమాలు భయంకరంగా ఉన్నాయని చర్చ జరుగుతోంది. ఏసీబీ అధికారులు తహసిల్దారును అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

# అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చాలి

## - ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** అంగన్వాడి రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద లక్కిరెడ్డిపల్లి గాలివీడు రామపురం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ వేసవిలో అంగన్వాడి విద్యార్థులకు సెలవులు కేటాయించాలని అంగన్వాడీలకు వేతనాలు 26 వేల రూపాయలు పెంచాలని అంగన్వాడి ఆయాలను షరతులు లేకుండా టీచర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సకాలంలో అంగన్వాడి సెంటర్లకు స్టాక్ సరఫరా చేయాలని నెలకు సరిపడా స్టాక్ నిల్వలు ఇవ్వాలని ఎల్పిజి గ్యాస్ అప్డేట్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి కార్యదర్శి ఓబులమ్మ సెక్టార్ లీడర్లు రుక్మిణి శివాని శోభారాణి శిరీష అనీషా రమణమ్మ శ్రీలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపం..

# అత్యవసర కృత్యాలకు ఇబ్బందులు

**తొండూరు - సూర్య వాస్తవం :**



అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. దీనికి నిదర్శనం మండల పరిధిలోని ఇనగలూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 2022 సంవత్సరంలో ప్రభుత్వం నాడు నేడు కింద పనులు ప్రారంభించార్ను అట్టి పనులను సంబంధిత అధికారులు గుత్తేదారు ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ కనీసం మూడు సంవత్సరాలు అయినా మరుగు దొడ్డి భవనం పూర్తి కాలేదు. సగం వరకు పనులు చేసి నిర్మాణ దశలోనే వదిలివేశారు. దీంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. నిధులు ఉన్నప్పటికీ పూర్తి చేయడంలో సంబంధిత అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలకు మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు అవస్థలు పడుతున్నార్ను ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరుగు దొడ్డిని పూర్తి చేయాలని విద్యార్థిని,విద్యార్థులు కోరుతున్నారు.

# బ్రహ్మంగారిమఠంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

## - సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్

## గొడుగులతో వినూత్న నిరసన చేపట్టిన సీపీఎం

**బ్రహ్మంగారిమఠం సూర్య వాస్తవం**




ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠం లో బస్ షెల్టర్ లేక భక్తులు, గ్రామస్తులు, యాత్రికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారి ఇబ్బందులను గమనించి వెంటనే మఠం 5,రోడ్ల సెంటర్ లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మఠం 5,రోడ్ల సెంటర్ లో గొడుగులు, ధాన్యంపట్ట, నీడగా పెట్టుకుని వినూత్న ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తో కలసి వారు మాట్లాడుతూ..భూత భవిష్యత్తు వర్తమాన కాలాలను తత్వాల ద్వారా ప్రపంచానికి తెలియజేసి కాలం మార్పును ప్రపంచానికి చూపిన యోగి, కులం గోడలను కూల్చిన యోగి శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారు సజీవ సమాధి వహించిన గొప్ప ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బ్రహ్మంగారి మఠం అని వారన్నారు. ఇటువంటి పుణ్యక్షేత్రంలో బస్సు షెల్టర్ లేక వివిధ రాష్ట్రాల నుండి దేశ విదేశాల నుంచి వచ్చే యాత్రికులు భక్తులు, మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు. మండల అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వంలో రొడ్ల వెడల్పు సందర్భంగా బస్ షెల్టర్ తొలగించారని త్వరలోనే మరో షెల్టర్ ఏర్పారుచేస్తామని చెప్పి సంవత్సరాలు గడిచాయని గత ప్రభుత్వం పోయి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని వారు గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని పత్రికా ముఖంగా తెలిపి నెలలు గడుస్తున్నాయని, షెల్టర్ ఏర్పాటు మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దీనికంతటికీ కారణం కూటమి నాయకుల మద్య ఉన్న వైరుధ్యాలు వ్యక్తిగత ప్రాకులాటే కారణమని సోషల్ మీడియాలో రోజువారి కథనాలువస్తున్నాయని వారు గుర్తు చేశారు. వెంటనే ఎమ్మెల్యే , సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని తాత్కాలిక బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో భిక్షాటన ద్వారానైన బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.


ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవిందస్వామి, రెబ్బా నరసింహులు, రాహుల్, భాస్కర్, ఆంజనేయులు అరవింద్, దేవా గుర్రయ్య, రమణ,కేశవ, శ్రీనివాసులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయ పంచాయతీలోని గ్రామస్థులకు

# ఇంటి పన్ను రశీదులను ఇవ్వాలి

**ఇడుపులపాయ జనసేన నాయకులు పోతిరెడ్డి చలపతి**

**వేంపల్లె-సూర్య వాస్తవం:**



ఇడుపులపాయ పంచాయతీలోని ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లె, మారుతి నగర్, మల్లేలమ్మ పల్లి గ్రామాల ప్రజలకు ఇంటి పన్ను రశీదులను వెంటనే అందజేయా లని ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన నాయకుడు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. మంగళవారం ఆయన గ్రామస్తులతో కలిసి మండల ఎంపీడీవో కుళాయమ్మకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ, ఇడుపులపాయ పంచాయతీ సెక్రటరీ సుధారాణి ని ఇంటి పన్నుల విషయమై అడుగుగా మార్చి 31 న చివరి రోజు కాబట్టి ఆన్‌లైన్లో పన్నులు కట్టాలని ఆ విషయం వారి సెల్‌ఫోన్ లకు మెసేజ్ వస్తుందని, ఆ మెసేజ్ చూసుకుని ఆన్లైన్లో కట్టాలని తెలిపిందని చలపతి అన్నారు. రైతులు, కూలీలు, చదువు రాని వారు గ్రామాల్లో ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ముందస్తు సమాచారం ఇవ్వకుండా చివరి రోజున మాత్రమే చెప్పడం సరైంది కాదని చలపతి అన్నారు. ఈ సమస్యలను ఎంపీడీవోకు వినతిపత్రం ద్వారా వివరించినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా, ఎంపీడీవో కుళాయమ్మ మాట్లాడుతూ గడువు ఇంకా ఉందని , మండలంలోని చిన్న చిన్న పంచాయతీలలో ఇంటి పన్నుల వసూళు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. ఎక్కడైనా పెండింగ్‌లో ఉన్న పన్నుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. వేంపల్లి పట్టణంలో సుమారు రూ.2 కోట్ల మేర ఇంటి పన్నులు బకాయిలు ఉన్నాయని, వాటి వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎంపీడీవో పేర్కొన్నారు.

# పతనానికి సిద్ధమైన ఫాసిల్ ఇంధన వ్యవస్థ

**- డా.ముచ్చుకోట సురేష్ బాబు**



**అనంతపురం - సూర్య వాస్తవం :** మన ఫాసిల్ ఇంధన ఆర్థిక వ్యవస్థ ఒక పతనానికి సిద్ధమైన గృహం - ఇరాన్‌పై ట్రంప్ యుద్ధం దాన్ని కూల్చబోతోంది. స్వచ్ఛమైన శక్తి మార్పు అవసరం ఇంత స్పష్టంగా ఎప్పుడూ లేదు ప్రొఫెసర్ మైఖేల్ మాన్, పెన్సిల్వేనియా విశ్వ విద్యాల యంలోని " పెన్ సెంటర్ ఫార్ సైన్స్" డైరెక్టర్. ఆయన పీటర్ హోటెజ్‌తో కలిసి రచించిన తాజా పుస్తకం సైన్స్ అండర్ సీజ్ - హౌ టు ఫైట్ ఫైవ్ మోస్ట్ పవర్ఫుల్ ఫోర్సెస్ ఇరాన్‌పై ట్రంప్ యుద్ధం మనం ఫాసిల్ ఇంధనాలపై ఆధారపడటం వల్ల ఉన్న అన్ని సమస్యల ప్రతిబింబం. అదే సమయంలో, పునరుత్పాదక శక్తులకు మార్పు ఎంత అత్యవసరమో ఇది స్పష్టంగా చూపిస్తోంది. ఇరాన్‌లో ఆయిల్ డిపోపై జరిగిన దాడుల తర్వాత జరిగిన అగ్నిప్రమాదం (మార్చి 8). యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇంధన మౌలిక వసతులు తీవ్రంగా లక్ష్యంగా మారాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై చేసిన యుద్ధం, మన ఫాసిల్ ఇంధనాలపై కొనసాగుతున్న ఆధారపడుదలలోని లోపాలను స్పష్టంగా చూపిస్తుంది. అదే సమయంలో, స్వచ్ఛమైన శక్తి మార్పు అవసరాన్ని కూడా ఇది బలంగా రుజువు చేస్తుంది. పునరుత్పాదక శక్తి - గాలి, సౌర, భూగర్భ ఉష్ణశక్తి, నిల్వ సాంకేతికతలు మరింత సురక్షితమైన, దేశీయంగా నిలకడైన, ఎప్పటికీ తగ్గని శక్తి వనరులను అందిస్తాయి. ఇవి భూమి ఉష్ణోగ్రత పెరగడానికి, వాతావరణ అస్థిరతకు కారణం కావు. అలాగే, దూర ప్రాంతాల్లో ప్రమాదకరమైన యుద్ధాల్లో పాల్గొనాల్సిన అవసరం కూడా ఉండదు.ఇది మొదటిసారి కాదు, ఒక ప్రపంచ ఘటన మనకు ఫాసిల్ ఇంధనాల నుంచి దూరమయ్యే ప్రయోజనాలను చూపించింది.

ఐదేళ్ల క్రితం జరిగిన కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా, కొంతమేర వెండి వెలుగులాంటి అనుభవం కలిగింది. భారీ ప్రాణనష్టం జరిగినప్పటికీ, అది మనకు అసుస్థిర మార్గాల నుండి బయటపడే అవకాశం ఇచ్చింది - ఒక "గ్రీన్ రీసెట్".మహమ్మారి, లాక్‌డౌన్‌ల వల్ల చమురు ధరలు తొలిసారి క్షీణించాయి. మనం ప్రయాణించకపోయినా, ఫాసిల్ ఇంధనాల అవసరం లేకుండా జీవించగలిగాం. కానీ పునరుత్పాదక శక్తి, డిమాండ్ తగ్గినా కూడా స్థిరంగా నిలిచింది.ప్రభుత్వాలు ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, ఇది ఒక మంచి అవకాశం కాలుష్యకర ఫాసిల్ ఇంధన మౌలిక వసతులను తొలగించి, వాటి స్థానంలో స్వచ్ఛమైన గ్లోబల్ ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి.కానీ అది జరగలేదు. నా సహరచయిత డాక్టర్ పీటర్ హోటెజ్‌తో కలిసి నేను వివరించినట్లుగా, ఫాసిల్ ఇంధన పరిశ్రమలు ఈ అవకాశాన్ని అడ్డుకోవడానికి భారీ ప్రచారం, తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేశాయి. "గ్రీన్ రీసెట్" అనే భావనను ఒక కుట్ర సిద్ధాంతంగా మార్చారు.ఈ అవకాశాన్ని కోల్పోవడానికి మరో కారణం, తక్షణ సంక్షోభం మరియు పర్యావరణ కారకాలను అనుసంధానించడం క్లిష్టంగా ఉండటం. ఉదాహరణకు, జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు వ్యాపించడం వంటి అంశాలు.కానీ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధం విషయంలో (వెనిజులాపై దాడులు కూడా), ఈ సంబంధం చాలా స్పష్టంగా కనిపిస్తుంది.భూమి వేడెక్కడం వల్ల తీవ్ర తుఫాన్లు, సముద్ర మట్టం పెరుగుదల, తీరప్రాంత ముంపులు, తీవ్రమైన వాతావరణ ఘటనలు పెరుగుతున్నాయి.

ఇవన్నీ ఫాసిల్ ఇంధనాల వినియోగం వల్లే జరుగుతున్నాయి. ట్రంప్ ఇరాన్‌పై యుద్ధం కూడా ఇదే నేపథ్యానికి చెందినది.ఈ యుద్ధం సౌదీ అరేబియా, రష్యా వంటి పెట్రోస్టేట్ల ప్రయోజనాలను ముందుకు తీసుకెళుతోంది. అలాగే హోర్ముజ్ సముద్ర స్రోతసులో చమురు, ఎల్ఎన్జీ ప్రవాహాన్ని నియంత్రించడానికి ప్రయత్నిస్తుంది. అమెరికా కూడా ఫాసిల్ ఇంధన పరిశ్రమకు మద్దతుగా నిలుస్తోంది. స్వచ్ఛమైన శక్తి ప్రాజెక్టులను అడ్డుకుంటోంది. ఫాసిల్ ఇంధనాలపై ఆధారపడటం మన దేశాన్ని బలహీనంగా చేస్తోంది. ఇది విదేశీ దేశాలతో యుద్ధాలకు దారితీస్తోంది. భారీ ఆర్థిక నష్టం, రక్తపాతం జరుగుతోంది. చివరకు ఇది వాతావరణ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తోంది.హోర్ముజ్ జలసంధి మూసివేత వల్ల అమెరికాలో పెట్రోల్ ధరలు ఎన్నో సంవత్సరాల తర్వాత గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఇది వస్తువుల ధరలు, సేవలపై ప్రభావం చూపుతోంది.పునరుత్పాదక శక్తి ఇప్పుడు ఫాసిల్ ఇంధనాల కంటే చవకగా మారింది. ఇంకా వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను ఇందులో పరిగణలోకి తీసుకోలేదు. ఇవి దేశీయంగా ఉత్పత్తి చేయవచ్చు, స్థిరత్వం మరియు భద్రతను అందిస్తాయి.అయితే ఫాసిల్ ఇంధన పరిశ్రమ ఇంకా ప్రభావవంతంగా ఉంది. స్వచ్ఛమైన శక్తి మార్పును అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఇటీవల నివేదిక ప్రకారం, ట్రంప్ ప్రభుత్వం ఒక కంపెనీకి ఒక బిలియన్ డాలర్లు చెల్లించి, సముద్ర గాలి విద్యుత్ ప్రాజెక్టును ఆపించింది.ట్రంప్ విధానాల వల్ల శక్తి ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో అతని ఇరాన్ యుద్ధం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. అయితే ఆశ ఉంది. కొన్ని రాష్ట్రాలు, ముఖ్యంగా వర్జీనియా, స్వచ్ఛమైన శక్తి వైపు అడుగులు వేస్తున్నాయి. గవర్నర్ అబిగైల్ స్పాన్‌బెర్గర్ గాలి విద్యుత్ ప్రాజెక్టును ప్రోత్సహిస్తున్నారు.ఎన్నికలకు ప్రభావం ఉంటుంది. రాబోయే ఎన్నికలు ఈ విధానాలకు అడ్డుకట్ట వేయడానికి అవకాశం.

ఒక మంచి భవిష్యత్తు: స్వచ్ఛమైన శక్తితో, జీవించదగిన వాతావరణంతో, ఫాసిల్ ఇంధనాల కోసం యుద్ధాలు చేయాల్సిన అవసరం లేని ప్రపంచం మనకు అవసరం.

## "చరిత్రలో ఏ రాజధాని అయినా అవసరానికి తగినట్టుగా

# అంచలంచెలుగా అభివృద్ధి జరిగినవే


**- అనంతపురం జిల్లా వైసీపీ గ్రీవెన్స్ అధ్యక్షులు బాకే హబీబుల్లా**



**అనంతపురం - సూర్య వాస్తవం :** అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తుపై, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా విమర్శించారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్ర రాజధానికీ లేని విధంగా, అమరావతి కి వేల ఎకరాల సారవంతమైన భూములను సేకరించాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. భారత దేశంలో చండీగఢ్, గాంధీనగర్ వంటి రాజధానులు తక్కువ విస్తీర్ణంలోనే అద్భుతంగా అభివృద్ధి చెందాయని ఆయన గుర్తు చేశారు. ప్రజాభిష్టానికి వ్యాతిరే కంగా రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్ల రాష్ట్రం ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ఇలాంటి తరుణంలో రాజధాని పేరిట వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించడం వివేకవంతం కాదని హబీబుల్లా పేర్కొన్నారు. తక్కువ సమయం లోనే వేగవంతంగా ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మిస్తామంటూ ప్రజలకు ఆశలు చూపిస్తున్నారని, ఇది అంతిమంగా సామాన్యుడిపై పన్నుల భారాన్ని మోపుతుందని ఆయన హెచ్చరించారు. చరిత్రలో ఏ రాజధాని అయినా అవసరాలకు తగ్గట్టుగా అంచలంచెలుగానే అభివృద్ధి చెందాయని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని బాకే హబీబుల్లా డిమాండ్ చేశారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన సదస్సులో

# రెవిన్యూ డివిజనల్ కమిటీ సభ్యులు




**ఉరవకొండ - సూర్య వాస్తవం :** వజ్రకరూరు మండలం బొడసానిపల్లి గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎస్.హరిప్రసాద్ యాదవ్ పాల్గొని, చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్సి ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారిపై సమాజంలో జరిగే వివక్షను రూపుమాపడం. వారి ఆత్మ గౌరవానికి భంగం కలిగించే చర్యల నుండి రక్షణ కల్పించడం.-బాధితులకు త్వరితగతిన న్యాయం ఆర్థిక సహాయం అందించడం. సామాజిక బహిష్కరణ గ్రామం లేదా ప్రాంతం నుండి వెలివేయడం. అవమాన పరచడం కులం పేరుతో దూషించడం లేదా బహిరంగంగా అవమానించడం. దౌర్జన్యం వారి భూములను అక్రమంగా ఆక్రమించుకోవడం లేదా సాగు చేయకుండా అడ్డుకోవడం. శారీరక హింస వారిపై దాడి చేయడం లేదా వారి నివాస ప్రాంతాలను పాడుచేయడం. -రాజకీయ హక్కులు ఓటు వేయకుండా అడ్డుకోవడం లేదా ఎన్నికల్లో పోటీ చేయకుండా బెదిరించడం. వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు మండలం తహసీల్దార్ నరేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు గ్రామ పెద్దలు కూడా హాజరయ్యారు.

## సీఎం చంద్రబాబును కలిసిన టీడీపీ నాయకులు, మండల అధ్యక్షులు




**నాయుడుపేట -సూర్య వాస్తవం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయుడుపేట మండల అధ్యక్షుడు, మండల ఏఎంసీ డైరెక్టర్ గోను బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదవాడ వద్ద నిర్మించిన టిట్కో గృహ సముదాయాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి విచ్చేసిన సందర్భంగా ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా గోను బాబును సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. అనంతరం గోను బాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పుష్పాన్ని అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ గోను బాబు పార్టీ పట్ల, ప్రజా సేవా చేస్తూ, పార్టీకి నిబద్ధతతో పనిచేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సేవలో ముందుండుతున్నారని ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే మీలాంటి నాయకులు, కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొంటూ ప్రజలకు సేవ చేయడంలో మరింత చురుకుగా ఉండాలని గోను బాబును ప్రోత్సహించినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన పట్టణ అధ్యక్షులు రఫీ



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ నాయుడు పేట పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదవాడ వద్ద గల టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడు ను టిడిపి నాయుడుపేట పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ మర్యాదపూర్వకంగా కలిసి ఓ పుష్పాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.



## టీడీపీ సీనియర్ నాయకుడుని పరామర్శించిన కందికుంట

**కదిరి- సూర్య వాస్తవం :** మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డుకు చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాజు కు అనారోగ్య పరిస్థితుల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ అనంతరం ఆయన నివాసంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆయన ను పరామర్శించారు, హృద్రోగ నిపుణులతో ఆయన ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకున్నారు, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా వైద్య సిబ్బంది, మరియు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆయనను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు టైముంది ఇర్ఫాన్, టిడిపి నాయకులు బైరిశెట్టి, మహేంద్ర, నాగప్ప, రాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు

## స్త్రీ రక్ష యాప్, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

**గుత్తి-సూర్య వాస్తవం :**



గుత్తి అనంతపూర్ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, గుంత కల్ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీనివాసులు ఉత్తర్వులు మేరకు గుత్తి ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో సిబ్బందితో మంగళవారం గుత్తి పట్టణంలోని అమృత టాకీస్ దగ్గర ప్రజలతో సమావేశమై అక్కడ వారికి స్త్రీ రక్ష ఆప్ గురించి, బాల్య వివాహాలు గురించి, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ గురించి వారికి అవగాహన కల్పించారు. అలాగే వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.